http://www.agnidharanews.com

# అగ్నిధార

మంగళవారం 10 జూన్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## పార్టీల్లో కోవర్టుల
# కలకలం



- ఎత్తులకు పైఎత్తులు వేయడం వచ్చుండాలి
- తమ బలాన్ని నమ్ముకోవడం ఒకెత్తయితే.. ఎదుటివారి బలహీనతల్ని పసిగట్టడం
- అవతలివైపు లోగుట్టును ఎప్పటికప్పుడు తెలుసుకోవడం..
- అన్ని రాజకీయ పార్టీలూ ఇప్పుడ రెండో ఎత్తుగడమీదే ఎక్కువ ఆధారపడుతున్నట్టు కనిపిస్తోంది
- గల్లీ నుంచి ఢిల్లీ పాలిటిక్స్ వరకు.. ప్రధాన పార్టీలను కలవరపెడుతున్న అంశం కూడా అదే.

హైదరాబాద్

రాజకీయాల్లో గెలవాలన్నా.. గెలిచి నిలవాలన్నా? ఎత్తులకు పైఎత్తులు వేయడం వచ్చుండాలి. తమ బలాన్ని నమ్ముకోవడం ఒకెత్తయితే.. ఎదుటివారి బలహీనతల్ని పసిగట్టడం, అవతలివైపు లోగుట్టును ఎప్పటికప్పుడు తెలుసుకోవడం.. మరో బలమైన ఎత్తు. సమకాలీన రాజకీయాల్లో.. అన్ని రాజకీయ పార్టీలూ ఇప్పుడ రెండో ఎత్తుగడమీదే ఎక్కువ ఆధారపడుతున్నట్టు కనిపిస్తోంది. గల్లీ నుంచి ఢిల్లీ పాలిటిక్స్ వరకు.. ప్రధాన పార్టీలను కలవరపెడుతున్న అంశం కూడా అదే. ఇంతకీ, ఆ ముచ్చటేంటి? ఆ కలవరానికి కారణమేంటితెలుగు రాజకీయాల్లో.. ఇప్పుడు ఇలాంటి చర్చే జరుగుతోంది. ఏ పార్టీలో ఎవరి కోవర్టులు ఉన్నారో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడమే దీనికి ప్రధానంగా కారణంగా తెలుస్తోంది. చిన్నచితక నాయకులు మాట్లాడేదైతే మరేమంత సీరియస్ ఇష్యూగా పరిగణించాల్సిన అవసరం ఉండేది కాదేమో. రాహుల్ గాంధీ నుంచి.. చంద్రబాబు, కేటీఆర్‌లవరకు? బడానేతలు ఈ విషయాన్ని నొక్కి వక్కాణించడమే ఈ స్థాయి చర్చకు దారితీస్తోంది. చర్చకు సంగతి పక్కనపెడితే.. ప్రాంతీయ పార్టీ నుంచి జాతీయ పార్టీల వరకు? ప్రతిఒక్క పక్షాన్ని కోవర్టుల సమస్య ఇబ్బంది పెడుతోందనేది మాత్రం స్పష్టమవుతోంది. అయితే, ఏ పార్టీలో ఎవరికెవరు కోవర్టులుగా పనిచేస్తున్నారని తెలుసుకోవడమే ఇప్పుడు సవాలుగా మారింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు? పార్టీలో కోవర్టులపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. హత్యా రాజకీయాల్లో తలపండిన వైసీపీ నాయకులు కొందరు కోవర్టుల్ని తెదేపాలోకి పంపి వారి ఎజెండాను నెరవేర్చుకోవాలని అనుకుంటున్నారంటూ బాంబు పేల్చారు. సంతనూతలపాడులో టీడీపీ నేత వీరయ్య చౌదరి, మాచర్లలో మరో ఇద్దరు కార్యకర్తల హత్యలతో.. తనకు అదే అనుమానం కలుగుతోందన్నారు చంద్రబాబు. అలాంటి వారిని ఉపేక్షిస్తే మన వేలితో మన కన్ను పొడుచుకున్నట్టేనంటూ.. కార్యకర్తల్ని హెచ్చరించారు.పదేళ్ల పాటు అధికారం చెలాయించిన బీఆర్ఎస్‌ను కూడా ఇప్పుడు కోవర్టుల భయం వెంటాడుతోంది. ఇటీవల కేసీఆర్‌కు కవిత రాసిన అంతర్గత లేఖ.. బయటకు లీకవడంతోనే కోవర్టుల ముచ్చట తెరమీదకు వచ్చింది. అంతర్గత విషయం బయటకెలా వచ్చిందో తేల్చాలని కవిత డిమాండ్ చేయగా ? పార్టీలో సీఎం రేవంత్రెడ్డి కోవర్టులు ఉన్నారంటూ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. టైమొచ్చినప్పుడు ఆ కోవర్టులు వాళ్లంతట వాళ్లే బయటపడ్తారంటూ? ఇండైరెక్టుగా గట్టి వార్నింగే ఇచ్చారు. ఆలోపు ఇంకెన్ని బీఆర్ఎస్ సీక్రెట్స్ బయటకు వస్తాయో తెలియదు.కేటీఆర్ చెప్పిన దాంట్లో వాస్తవం లేకపోలేదు. ప్రతీ పార్టీలోనూ కోవర్టులు ఉంటారు. అక్కడి అంతర్గత విషయాలను.. తమ బాసులకు చేరవేస్తుంటారు. - మిగతా3లో

## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?



- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోంది
- ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోంది



## 'మోదీ 3.0'కు 11 ఏళ్లు

- వికసిత్ భారత్ ఎజెండానే తమ లక్ష్యం
- ఈ ఏడాది పాలనలో ఆపరేషన్ సింధూర్ , వక్ఫ్ సంస్కరణలు, ప్రపంచ దేశాల్లో భారత దేశ ఖ్యాతి పెరిగింది
- ఇటీవలే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించింది
- త్వరలోనే మూడో స్థానానికి చేరుతాం
- ప్రధాని మోదీ సంచలన ట్వీట్

## మారిన పరిస్థితులకు అనుగుణంగా
# ఆర్టీసీని ఆధునీకరిస్తున్నాం

- ఆర్టీసీ బస్సులు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి
- ఆర్టీసీలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసింది
- ఆర్టీసీకి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు చెల్లించింది
- ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



హైదరాబాద్

మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. సూర్యాపేటలో ఆయన ఆర్టిసి డిపోలో ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని చెప్పారు.పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు - మిగతా3లో

## 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయుగం



- ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు నీచుడు



- ఎంతో మంది ఉసురుపోసుకున్నాడు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్
- పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడు
- అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యింది



## కాళేశ్వరం కమిషన్‌కు ఆన్సర్లే కాదు,
# ఆధారాలు ఇచ్చా

- మాజీ మంత్రి హరీష్ రావు
- కమిషన్ విచారణకు హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదు
- రాజకీయాలు ఏమైనా ఉంటే రేపు మాట్లాడుతా
- అదే సమయంలో అన్ని నిజాలే చెప్పా

## తొక్కిసలాట కేసులో మరో మలుపు..



- కర్ణాటక హైకోర్టుకు ఆర్‌సీబీ
- తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరాయి.
- తొక్కిసలాటకు దారితీసిన క్రౌడ్ మేనేజ్మెంట్‌లో తమ పాత్ర ఏమీ లేదని ఆర్‌సీఎస్ఎల్ తమ పిటిషన్

## చైనాలో అందగాళ్లకు డిమాండ్

కౌగలించుకుటంటే ఐదు నిమషాలకు రూ. 600

అగ్నిధార
http://www.agnidharanews.com

# ‘మోదీ 3.0’కు 11 ఏళ్లు



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యింది. గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ‘వికసిత్ భారత్‌కా అమృత్ కాల్’ అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రధానిగా 11 ఏళ్ల పాలనపై నరేంద్ర మోదీ సోమవారం ఎక్స్ వేదికగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సుపరిపాలన, అభివృద్ధిపై ఔఆం సర్కార్ దృష్టిపెట్టిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 11 ఏళ్లలో విభిన్న రంగాల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్.. మా ఎన్డీఏ సూత్రం.. అదే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల సమగ్ర పురోగతిపై దృష్టి సారించామని తెలిపారు. సమష్ఠి విజయం పట్ల గర్విస్తున్నా.. వికసిత్ భారత్ నిర్మాణానికి ముందుకెళ్తున్నామని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ౘ11జవజీతీబూటూవలజీ హ్యాష్ ట్యాగ్ తో ట్వీట్ చేశారు.గత 11 సంవత్సరాలలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకం పేదల సంక్షేమాన్ని నిర్ధారించడంపై దృష్టి పెట్టిందని మోదీ పేర్కొన్నారు. ఉజ్వల లేదా ప్రధానమంత్రి ఆవాస్, ఆయుష్మాన్ భారత్ లేదా భారతీయ జనౌషధి లేదా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అయినా, ఈ పథకాలన్నీ దేశప్రజల ఆశలను నెరవేర్చాయన్నారు. ఈ సమయంలో, పూర్తి అంకితభావం, సేవా స్ఫూర్తితో ప్రజల జీవితాలను సులభతరం చేయడానికి తాము అన్ని ప్రయత్నాలు చేసామని మోదీ తెలిపారు. గత పదకొండు సంవత్సరాలుగా అనేక సానుకూల మార్పులు వచ్చాయని.. ఇవి ‘జీవన సౌలభ్యాన్ని’ పెంచాయని మోదీ పేర్కొన్నారు. నమో యాప్ ఈ పరివర్తనాత్మక ప్రయాణంలో మిమ్మల్ని ఇంటరాక్టివ్ గేమ్‌లు, క్విజ్‌లు, సర్వేలు, సమాచారం, నిమగ్నం, స్ఫూర్తినిచ్చే ఇతర ఫార్మాట్‌ల ద్వారా వినూత్న పద్ధతిలో తీసుకెళుతుందని వివరించారు. సుపరిపాలన ? పరివర్తనపై స్పష్టమైన దృష్టి ని కేంద్రీకరించామని.. 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు.. సమిష్టి భాగస్వామ్యంతో, భారతదేశం విభిన్న రంగాలలో వేగవంతమైన మార్పులను చూసిందని మోదీ పేర్కొన్నారు. 11 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన రైతు అనుకూల కార్యక్రమాలు ఎంతగానో ప్రభావం చూపుతున్నాయని, వ్యవసాయ సమాజానికి గౌరవం, శ్రేయస్సులో ఇది ఒక ముఖ్యమైన దశ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ ఫసల్ బీమా వంటి కీలక కార్యక్రమాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.. వీటిని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన చర్యలుగా అభివర్ణించారు. కనీస మద్దతు ధర (ఓూఖ) నిరంతరం పెరుగుతుండటం వల్ల, దేశంలోని ఆహార ఉత్పత్తిదారులు తమ పంటలకు న్యాయమైన ధరలను పొందడమే కాకుండా, వారి ఆదాయంలో పెరుగుదలను కూడా అనుభవిస్తున్నారని ప్రధానమంత్రి తెలిపారు. దేశంలోని కష్టపడి పనిచేసే రైతులకు సేవ చేయడం తన ప్రభుత్వానికి లభించిన గౌరవమని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. గత 11 సంవత్సరాలను గుర్తుచేసుకుంటూ, ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు రైతుల శ్రేయస్సును పెంచడమే కాకుండా వ్యవసాయ రంగం మొత్తం పరివర్తనకు దోహదపడ్డాయని ఆయన అన్నారు. “రైతు సంక్షేమం కోసం మా ప్రయత్నాలు రాబోయే కాలంలో మరింత శక్తితో కొనసాగుతాయి” అని మోదీ అన్నారు.

# తొక్కిసలాట కేసులో మరో మలుపు




**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియం వెలుపల జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై ఐపీఎల్ టీమ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓనర్ రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ లిమిటెడ్ ఈవెంట్ ఆర్గనైజర్ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లు కర్ణాటక హైకోర్టును సోమవారం నాడు ఆశ్రయించాయి. తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరాయి.

**గేట్లు తెరవడంలో ఆలస్యం..**

తొక్కిసలాటకు దారితీసిన క్రౌడ్ మేనేజ్మెంట్‌లో తమ పాత్ర ఏమీ లేదని ఆర్‌సీఎస్ఎల్ తమ పిటిషన్‌లో పేర్కొంది. విక్టరీ సెలబ్రేషన్స్‌కు పరిమితంగానే పాస్‌లు ఉన్నాయని, ఉచిత రిజిస్ట్రేషన్ పాసుల కోసం ముందుగానే రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందని సోషల్ మీడియా ద్వారా తాము చాలా స్పష్టమైన ప్రకటనలు చేసినట్టు తెలిపింది. స్టేడియం గేట్లు తెరవడంలో ఆలస్యం జరిగిందనీ ఆరోపించింది. షెడ్యూల్ ప్రకారం 1:45 గంటలకు గేట్లు తెరవాల్సి ఉండగా.. 3.00 గంటలకు తెరిచారని, దీంతో ఒక్కసారిగా జనం అక్కడకు చేరుకున్నారని తెలిపింది.

**పోలీసుల వైఫల్యమే..**

డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ మరో పిటిషన్‌లో పోలీసులు, రాష్ట్ర అధికారుల వైఫల్యమే తొక్కిసలాటకు కారణమని ఆరోపించింది. 3లక్షల మందికి పైగా ప్రజలు వచ్చినప్పుడు వారిని కంట్రోల్ చేయడంలో పోలీసులు, రాష్ట్ర అధికారులు విఫలమయ్యారని పేర్కొంది. తగినన్ని పోలీసు బలగాలను మోహరించకపోవడం, లాఠీచార్జ్ జరపడంతో ఈవెంట్‌కు హాజరయ్యేందుకు వచ్చిన వారు ఆందోళనకు గురయ్యారని, దీంతో స్టేడియం వెలుపల రోడ్లు, ఫుట్‌పాత్‌లపై తొక్కిసలాట జరిగిందని వివరించింది. ఎక్కువ మంది పోలీసులను విధానసభ వద్దే మోహరించి, స్టేడియం వద్ద తగినంత సిబ్బంది లేకుండా చేసినట్టు కూడా ఆరోపించింది. క్రమశిక్షణా చర్య నుంచి తప్పించుకునేందుకు కుబ్బన్ పార్క్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుమోటో ఫిర్యాదు చేసినట్టు డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ ఆరోపించింది. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా హడావిడిగా పక్షపాత వైఖరితో తమపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు తెలిపింది. జూన్ 6వ తేదీ ఉదయం ఎలాంటి విచారణ లేకుండానే కంపెనీకి చెందిన ఇద్దరు అధికారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. నేరుగా తమ తప్పిదం ఉన్నట్టు ఎలాంటి సాక్ష్యాలూ లేనందున తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని ఆర్‌సీఎస్ఎల్, డీఎన్ఏలు తమ పిటిషన్లలో హైకోర్టును కోరాయి.

# రైతులకు 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం!




**న్యూఢిల్లీ :** దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు. రైతులకు అందించే ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు బలమైన ఆర్థిక సహాయంగా మారిందని, ఇప్పటివరకు 465 లక్షల దరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. వీటి పరిమితి రూ.5.7 లక్షల కోట్లకు చేరుకుందని ఆమె అన్నారు. క్రెడిట్ కార్డుల ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయి. కెసిసి ద్వారా, వ్యవసాయ కార్యకలాపాలకు వారి ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ రూపంలో రూ.5 లక్షల వరకు సహాయం చేస్తుంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ముఖ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంలో, పంట ఉత్పత్తికి సంబంధించిన నగదు అవసరాలను తీర్చడంలో కెసిసి పథకం రైతులకు గొప్ప సౌలభ్యాన్ని అందించిందని ఆమె అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయని ఆమె అన్నారు.రైతు సకాలంలో చెల్లిస్తే, రూ.3 లక్షల వరకు రుణంపై 4 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. దీనితో పాటు, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించినందుకు 3 శాతం అదనపు సత్వర చెల్లింపు ప్రోత్సాహకం కూడా అందిస్తుంది. దీని కారణంగా రైతులు ప్రతి లక్ష రూపాయలపై ప్రతి సంవత్సరం దాదాపు రూ.9,000 వడ్డీని ఆదా చేయవచ్చు.ఇదిలా ఉండగా, ప్రభుత్వం ఇప్పుడు ఈ సబ్సిడీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. దీని వలన రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులు, పాడి రైతులకు కూడా ప్రయోజనం చేకూరింది. ఇప్పటివరకు 7.7 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు కేంద్రం తెలిపింది.2013లో వ్యవసాయ బడ్జెట్ కేవలం రూ.21,500 కోట్లు మాత్రమేనని, 2024 నాటికి దానిని రూ.1.22 లక్షల కోట్లకు పెంచామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

# చైనాలో అందగాళ్లకు డిమాండ్

**బీజింగ్ :** చైనాలో కొంత మంది యువతులు ఇప్పుడు ఆప్యాయంగా హగ్ చేసుకున్న వారికి డబ్బులు చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి, భావోద్వేగాలను కంట్రోల్చేసుకోవడానికి మృదువైన స్వభావం ఉన్న పురుషులు నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం రూ. 600 చెల్లిస్తున్నారు. మృదువైన స్వభావం ఉన్న పురుషులను మాన్ మమ్స్ అని పిలుస్తున్నారు. చైనాలో యువతులు “మాన్ మమ్స్” అని పిలిచే పురుషుల నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం సుమారు 50 యువాన్ లు చెల్లించడానికి సిద్ధపడుతున్నరు. యాభై యువాన్లు మన దేశంలో ఆరు వందలతో సమానం. ఈ “మాన్ మమ్స్” అనే పదం గతంలో జిమ్‌లో కసరత్తు చేసే బలిష్టమైన పురుషులకు వాడేవారు. ఇప్పుడు సౌమ్యత , ఓపిక వంటి సాంప్రదాయ స్త్రీ లక్షణాలతో బలాన్ని మిళితం చేసే పురుషులను ఉద్దేశించి ఉపయోగిస్తున్నారు. ఈ కౌగిలింతలు చాట్ యాప్‌ల ద్వారా ఏర్పాటు చేసే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా మాల్స్ లేదా సబ్‌వే స్టేషన్‌ల వంటి బహిరంగ ప్రదేశాలలో ఈ కౌగిలింతలు ఉంటాయి. ఒత్తిడితో కూడిన సమయాల్లో భావోద్వేగ ఉపశమనం అందిస్తున్నాయని చైనా మహిళల చెబుతున్నారు. ఒత్తిడితో ఉన్న ఒక విద్యార్థిని తన థీసిస్ ఒత్తిడిని తట్టుకోవడానికి ఫిట్‌గా ఉన్న “మాన్ మమ్” నుండి కౌగిలింత కోసం చెల్లించాలని ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసింది. “సెకండరీ స్కూల్‌లో ఒకసారి కౌగిలించుకున్నప్పుడు సురక్షితంగా భావించాను. మనం సబ్‌వే స్టేషన్‌లో ఐదు నిమిషాలు కౌగిలించుకోవచ్చు.” అని పోస్ట్ చేసింది. పోస్ట్ వైరల్ అయింది. అప్పటి నుంచి ఈ ట్రెండ్ ప్రారంభమయింది. . మహిళలు మర్యాద, ఓపిక, శారీరక రూపం, ఆకర్షణ ఆధారంగా “మాన్ మమ్స్”ను ఎంచుకుంటారు, సాధారణంగా ప్రైవేట్ చాట్‌ల ద్వారా మాట్లాడిన తర్వాత భేటీ అవుతారు. ఈ ట్రెండ్ ప్రధానంగా చైనా ప్రధాన నగరాల్లో కనిపిస్తోంది. కొందరు ఎత్తు, అథ్లెటిక్ శరీరం కలిగిన మహిళలను కూడా ఈ సేవల కోసం పరిగణనలోకి తీసుకుంటారని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తెలిపింది. ఎలాంటి అసభ్యత లేకుండా.. కేవలం ఆప్యాయంగా,ప్రేమగా కౌగలించుకోవాలనుకునేవారికే.. ఈ సర్వీస్ సంతృప్తికరంగా ఉంటుందని చెబుతున్నారు.

## కమల్ హాసన్ కు సుప్రీంలో ఎదురుదెబ్బ


**న్యూఢిల్లీ :** థగ్ లైఫ్’ సినిమాపై కర్ణాటకలో నిషేధం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. అయితే ఈ నిషేధాన్ని ఎత్తివేయాలని కోరుతూ నటుడు కమల్ హాసన్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. కోర్టు ద్వారా కేసును పరిష్కరించడానికి ఆయన శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టులో విచారణలో ఉండగానే కమల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే అక్కడ కూడా లోక నాయకుడికి ఎదురుదెబ్బ తగిలింది. పిటిషన్ పై సోమవారం (జూన్ 09) విచారణ జరిపిన భారత అత్యున్నత న్యాయస్థానం ఇప్పుడీ పిటిషన్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేమని, హైకోర్టు తీర్పు చెప్పే వరకు వేచి ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా ‘కన్నడ తమిళం నుంచి పుట్టింది’ అని కమల్ హాసన్ చేసిన ప్రకటనపై కన్నడిగులు తీవ్రంగా మండిపడుతున్నారు. దీని కారణంగా, ఆయన నటించిన ‘థగ్ లైఫ్’ సినిమాను కర్ణాటకలో విడుదల చేయకూడదని నిర్ణయించారు. అయితే దీనిపై కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు కమల్. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు సినిమాను విడుదల చేయడం అసాధ్యమని పేర్కొంది. కన్నడ ప్రజలు క్షమాపణ చెబితేనే సమస్య పరిష్కారం అవుతుందని కోర్టు పరోక్షంగా సూచించింది. ప్రస్తుతం ఈ పిటిషన్ జూన్ 10న విచారణకు రానుంది. అయితే అంతకు ముందు కమల్ హాసన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు అక్కడ కూడా కమల్ కు ఎదురుదెబ్బ తగిలింది.“కర్ణాటకలో థగ్ లైఫ్ కు వ్యతిరేకంగా బెదిరింపులు వస్తున్నాయి. ఈ సినిమాను ప్రదర్శించడానికి అనుమతి లేదు” అని ఆ బృందం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ ను విచారించడానికి జస్టిస్ పికె మిశ్రా నిరాకరించారు. పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించాలని ఆదేశించారు.‘థగ్ లైఫ్’ చిత్రానికి మణిరత్నం దర్శకత్వం వహించారు. కమల్ హాసన్, శింబు, త్రిష, అభిరామి తదితరులు ఈ చిత్రంలో నటించారు. ఇటీవలే పాన్ ఇండియా స్థాయిలో రిలీజైన ఈ చిత్రం అభిమానుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. నాలుగు రోజుల్లో ఈ చిత్రం కేవలం రూ. 36 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగింది.

## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. వర్తమానం గురించి మాట్లాడటం మానేసి.. 2047 గురించి కలలు కంటోందని ధ్వజమెత్తారు. మహారాష్ట్రలోని ఠానే జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై రాహుల్ ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. మోదీ సర్కార్ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో.. ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోందన్నారు. రైలు నుంచి కింద పడి పలువురు ప్రాణాలు కోల్పోయారు. భారతీయ రైల్వేలను కోట్లాది మంది ప్రజల జీవితాలకు వెన్నెముకగా అభివర్ణించిన రాహుల్ గాంధీ.. కానీ, ఆ సంస్థ ఈ రోజు అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ పాలనలో జవాబుదారీతనం లేదు.. మార్పు లేదు.. కేవలం ప్రచారమే ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2025 గురించి మాట్లాడటం మానేసి 2047 కోసం కలలు కంటోందన్నారు. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలను చూసేదెవరు? అని ప్రశ్నించారు. రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఠానే జిల్లాలోని ముంబ్రా, దివా స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి పలువురు ప్రయాణికులు జారిపడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా.. పలువువురికి గాయాలైన విషయం తెలిసిందే.

## 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయుగం



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో ట్వీట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశం లేని పాలన కొనసాగేదని అన్నారు. ‘గరిష్ట పాలన-కనిష్ఠ ప్రభుత్వం’ అనే సిద్ధాంతంతో గత 11 ఏళ్లుగా అభివృద్ధి వేగాన్ని పునర్నిర్వచించామని చెప్పుకొచ్చారు.

రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బుజ్జగింపు విధానాలకు బదులు సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. జాతీయ భద్రత పరంగా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ నక్సలిజం చివరి దశలో ఉందని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని పునరుద్ధరించామని, ఇండియా ఇప్పుడు ఉగ్రవాదంపై అసాధారణ రీతిలో వ్యవహరిస్తోందని కొనియాడారు. ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.

## మారిన పరిస్థితులకు అనుగుణంగా

# ఆర్టీసీని ఆధునీకరిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఒఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం అనంతరం బస్సులో ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు పద్మావతి రెడ్డి, మందుల శామ్యూల్,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యులు వెంకన్న, ఇతర ముఖ్య నేతలు అధికారులు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. చుట్టు ముట్టు సూర్యాపేట నట్ట నడుమ నల్లగొండ అని సూర్యాపేట కు ఉన్న ఖ్యాతిని గుర్తించి సూర్యాపేట కు 79 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించడం జరిగింది.45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకోవడం జరుగుతుందిరాబోయే కాలంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం,ఆర్టీసీ సంస్థ పరిరక్షణ మూడు నినాదాలతో ముందుకు పోతుంది.

గతంలో నష్టాలబాట పట్టి గత 10 సంవత్సరాల్లో ఒక్క బస్సు కొనుగోలు చేయక, ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయని పరిస్థితి ఉండేది,ఇప్పుడు వేలాది నూతన బస్సుల కొనుగోలు వేలాది ఉద్యోగాల నియామకాలు చేపడుతున్నామని అక్క చెల్లెళ్ల ఆశీర్వాదం ప్రభుత్వ నిర్ణయం మహా లక్ష్మి పథకం ద్వారానే సాధ్యం అవుతుంది.ఇప్పటి వరకు 182 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేశారు దాదాపు 6200 కోట్ల రూపాయలు వాళ్ళ అదా చేసుకున్నారు.మహిళలు హాస్పిటల్, గుడి కి ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు.దేవాలయాల దగ్గర రద్దీ కనిపిస్తుంది అంటే ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వడమే.నెలకు 330 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం ఇస్తుంది.పిఎఫ్, సిసిఎస్ బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తుంది.ఆర్టీసీ లాభాల బాటలో తీసుకుపోతుంది అంటే రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తున్నాం.వారి సమస్యలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి కార్మికుల సంక్షేమం వారి సేవలు గుర్తిస్తూనే ఆర్టీసీ సంస్థ పరిరక్షిస్తూ ముందుకు పోతున్నాం.



45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభిస్తున్నాం ఇవి సూర్యాపేట నుండి హైదరాబాద్, ఖమ్మం, హనుమకొండ తదితర ప్రాంతాల్లో ప్రయాణం చేస్తాయి.నల్గొండ కేంద్రంలో కూడా ఈవి బస్సులు ప్రారంభం చేసుకుంటున్నాం.

హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ లలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించాం.ఆర్టీసీ అంటే ప్రజలది ప్రభుత్వంది దీనిని పరిరక్షించుకోవాలి.ఎక్కడ గ్రామాల్లో చూసినా బస్సులు కావాలని అడుగుతున్నారు శాసన సభ్యులు బస్సులు అడుగుతున్నారు.నూతన బస్సుకు కొనుగోలు చేస్తున్నాం అన్ని మండలాలు జిల్లాలకు జిల్లాల నుండి రాజధానికి బస్సులు కనెక్ట్ చేస్తున్నాం.

# కాళేశ్వరం కమిషన్‌కు ఆన్సర్లే కాదు, ఆధారాలు ఇచ్చా

**హైదరాబాద్ :** ఉమ్మిడి హెట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ మార్చడం దగ్గరి నుంచి కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను, ఆధారాలతో సమాధానాలను కాళేశ్వరం కమిషన్ చైర్మన్‌కు అందించానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కమిషన్ విచారణకు హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని, రాజకీయాలు ఏమైనా ఉంటే రేపు మాట్లాడుతామన్నారు. అదే సమయంలో అన్ని నిజాలే చెప్పానని విచారణలో అడిగిన ప్రశ్నలు, సమాధానాలను హరీష్ రావు బి ఆర్ కే భవన్ మీడియా పాయింట్ వద్ద వివరించారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు అనుబంధ ప్రాజెక్టులు చేపట్టిన విషయాన్ని, సీఎం రేవంత్ రెడ్డి చేసిన గంధమల్ల ప్రాజెక్టు శంకుస్థాపన గురించి సైతం ప్రస్తావించారు.

1. తమ్మిడి హెట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ ను ఎందుకు మార్చారు అనేదానిపై చాలాసేపు డిస్కషన్.

దానికి నేను కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం తమ్మిడి హట్టి దగ్గరే ప్రాజెక్టు కట్టడానికి అన్ని రకాల ప్రయత్నం చేసాము. ఇరిగేషన్ మంత్రిగా రివ్యూ చేసినప్పుడు ప్రాణాహిత ప్రాజెక్టు 7 ప్యాకేజీలు 27 భాగాలుగా టెండర్లను పిలిచింది గత కాంగ్రెస్ ప్రభుత్వం. తల పనులు స్టార్ట్ చేయకుండా తోక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తవ్వింది. మహారాష్ట్ర కాంగ్రెస్ ఇరిగేషన్ మంత్రి హసన్ ముష్రఫ్ ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన నెలకే వెళ్లి కలిసింది. తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతి ఇవ్వండని అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రి హసన్ ముష్రఫ్ ను కోరాం. ఇరిగేషన్ మంత్రిగా ఉన్నటువంటి హసన్ ముష్రఫ్.. చాలా రోజులుగా ముంపు గ్రామాల ప్రజలు మా ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మేము ప్రాజెక్టు 152 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి ఒప్పుకోమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చౌహాన్ అప్పటి ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి ఈ ప్రాజెక్టు 152 మీటర్ల ఎత్తులో నిర్మించడానికి ఒప్పుకోమని తేల్చి చెప్పారని చెప్పినట్లు గుర్తుచేశారు. ఈ విషయాన్ని కూడా కమిషన్ దృష్టికి తీసుకు వెళ్ళాము. మహారాష్ట్ర, తెలంగాణ మధ్య తమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి ఐదారు మీటింగ్లు జరిగాయి. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి బీజేపీ ప్రభుత్వం వచ్చినాక నీటిపారుదల మంత్రిని కలిసి మళ్లీ తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలని, తెలంగాణకు నీటి అవసరం ఉందని కోరడం జరిగింది. స్వయంగా కేసీఆర్ మహారాష్ట్ర వచ్చి అప్పటి గవర్నర్ విద్యాసాగర్ సమక్షంలో బిజెపి ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ని కలిశారు. అనేక విధాలుగా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ని కెసిఆర్ విజ్ఞప్తి చేశారు. ఏడేండ్లు మాకంటే ముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి పార్టీ తరపున ఈ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలు చేసింది తానేనని ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు పర్మిషన్ ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వలేమని పడ్నవీస్ తేల్చి చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్, మహారాష్ట్రలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ 7 సంవత్సరాలు అధికారంలో ఉంటే ఒక్క అనుమతి కూడా సాధించలేదు. ఒక్క అంతర్రాష్ట్ర ఒప్పందం చేసుకోలేదు. ఒక గుంట భూమిని కూడా సేకరించలేదు. తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తెలంగాణ ప్రాంతం నుంచి మంత్రులుగా ఉన్న కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి పట్టించుకోలేదు. సెంట్రల్ వాటర్ కమిషన్ తమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదు అని ప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖ రాసింది. అదేవిధంగా అచిఅ తమ్మిడిహట్టి ప్రాజెక్టులో ప్రతిపాదించిన రిజర్వాయర్ల సామర్థ్యం కూడా సరిపోదని సామర్థ్యానికి సరిపోయే రిజర్వాయర్లను పెంచుకోవాలని ఉత్తరం రాసింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ ని బ్యారేజ్ నిర్మాణ స్థల ఎంపిక చేయాలని కేసీఆర్ కోరారు.కేంద్ర సంస్థ వాప్కోస్ లాడార్ సర్వే చేసి, ఎగ్జామిన్ చేసి మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఉంది అక్కడ ప్రాజెక్టు నిర్మాణం చేసుకోవచ్చని తెలిపింది. వాప్కోస్, సెంట్రల్ వాటర్ కమిషన్, ఇంజనీర్ల సూచన మేరకు మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడేండ్లుగా పొరుగు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించలేదు. అదేవిధంగా మహారాష్ట్రలో ముంపుకు గురవుతున్న చోట చాప్రాల్ వైల్డ్ లైఫ్ ఉంది. వైల్డ్ లైఫ్ అనుమతులు లభించాలంటే కనీసం 10 సంవత్సరాలు సుప్రీంకోర్టులో కొట్లాడాల్సి వస్తుంది. నీళ్ల లేనిచోట కాంగ్రెస్ ప్రాజెక్ట్ ప్రతిపాదిస్తే నీళ్లు ఉన్నచోట ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. అన్ని రకాల ఆధారాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాసిన ఉత్తరాలు, జీవోలు అన్నీ కమిషన్కు సమర్పించాం.

2. కాళేశ్వరం కార్పొరేషన్ కి అనుమతి ఉందా

కాళేశ్వరం కమిషన్కు స్పష్టంగా అనుమతి ఉన్న విషయాన్ని అన్ని ఆధారాలతో సమర్పించడం జరిగింది.

3. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ లోకేషన్ మార్పుల గురించి అడిగారు.

అది పూర్తిగా టెక్నికల్ నిర్ణయం. ఇంజనీర్ల డీటెయిల్ సర్వే ఆధారంగా బ్యారేజ్ లొకేషన్ మారింది. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వాళ్ళు తీసుకునే నిర్ణయమని చెప్పాను.

దేశంలో ఇలా అనేక ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో జరుగుతుంది వాటికి సంబంధించిన ఆధారాలు కూడా కమిషన్ కి సమర్పించడం జరిగింది.

4. ఈ ప్రాజెక్టులో రిజర్వాయర్లకు కెపాసిటీ ఎంత..

141 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించామని చెప్పడం జరిగింది.

కాళేశ్వరంపై పిచ్చికూతలు కూస్తూ కూలేశ్వరం అని మాట్లాడుతున్నారు

కాళేశ్వరంలో 100 భాగాలు ఉన్నాయి. అన్ని ఇంటెక్ట్ ఉన్నాయి

కాలేశ్వరం ప్రాజెక్టులో...

3 బ్యారేజీలు

15 రిజర్వాయర్లు

19 సబ్ స్టేషన్లు

21 పంప్ హౌజులు

203 కిలోమీటర్ల సొరంగాలు

1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్

98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్

141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ

530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్

240 టిఎంసీల నీటి వినియోగం... పూర్తిగా ఇవన్నీ ఇంటాక్ట్ ఉన్నాయి..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు నీళ్లు మల్లన్న సాగర్ నుంచి పోతాయి. మల్లన్న సాగర్ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం. హైదరాబాద్ మూసీ సుందరీకరణకు మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తరలిస్తామంటున్నారు. ఆ మల్లన్న సాగర్ కాళేశ్వరంలో అంతర్భాగం. అదేవిధంగా హైదరాబాద్ కు తాగునీటిని మల్లన్న సాగర్ నుంచి ఇస్తామంటున్నారు అది కాళేశ్వరంలో భాగం కాదా. మల్లన్న సాగర్ పై ఆధారపడ్డ గంధమల్లకు టెండర్లు పిలిచి శంకుస్థాపన చేస్తారు. మరో పక్క కాళేశ్వరం కూలింది అని దుష్ప్రచారం చేస్తారు. కాళేశ్వరం ఎప్పటికైనా తెలంగాణకు జీవధార. ఈ విషయం తెలంగాణ ప్రజలకు అర్థమైంది. కాళేశ్వరం కమిషన్ ముందు ఏదీ నోటి మాటగా చెప్పలేదు. అన్నీ సాక్ష్యాధారాలతో సహా

-మొదటిపేజీ తరువాయి

# పార్టీల్లో కోవర్టుల కలకలం...


అయితే, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో సైతం.. బీఆర్ఎస్‌కు, బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నవారు ఉన్నారనే ప్రచారం చాలారోజులుగానే ఉంది. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా? వరంగల్ సభలో ఏకంగా రాహుల్‌గాంధీ ఈ విషయాన్ని ప్రస్తావించారు. అలాంటి వారు ఎవరైనా, ఎంతవారైనా తమకు అక్కర్లేదనీ.. బీజేపీలోనో, బీఆర్ఎస్‌లోనో చేరిపోవాలంటూ? తేల్చి చెప్పేశారు. కోవర్టులతో చాన్నాళ్లుగా ఇబ్బందపడిన కాంగ్రెస్ పార్టీకి? ఇప్పటికీ ఆ బెడద పోలేదని తెలుస్తోంది. జాతీయ స్థాయి లోనూ ఆ పార్టీకి కోవర్టుల సమస్య వెంటాడుతోంది. ఇటీవల గుజరాత్‌లో జరిగిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలోనూ రాహుల్ ఇదే విషయాన్ని ఉటంకించారు. కాంగ్రెస్‌లో సగంమందికిపైగా బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నారంటూ? తీవ్రవ్యాఖ్యలు చేశారు. వారివల్లే పార్టీ నష్టపోతోందని చెప్పారు.చంద్రబాబైనా, కేటీఆరైనా, రాహుల్ గాంధీ అయినా.. ఎవరు చెప్పినా కోవర్టుల ముచ్చట కొత్తదేం కాదు. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో కోవర్టు సంస్కృతి ఎప్పటి నుంచో ఉందంటారు రాజకీయ విశ్లేషకులు. అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ నేతలు తమ పనులకోసం అధికారపక్షంతో అంటకాగిన సందర్భాలు చాలానే ఉన్నాయనే ప్రచారం ఉంది. తెలంగాణలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు? చాలామంది కాంగ్రెస్ నేతలు ఇలాంటి ఆరోపణలే ఎదుర్కొన్నారు. జగ్గారెడ్డి, కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా భట్టి విక్రమార్క వరకు.. అందరూ ఈ ఆరోపణలు ఎదుర్కొన్నవారే. గతంలోనూ ఇలాంటి రాజకీయాలు చేసిన నేతలు.. కాంగ్రెస్‌లో సొంతనేతలను ఓడించుకున్న పరిస్థితులు ఉన్నాయ్.కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన బీజేపీ ఎంపీ ఈటల విషయంలో.. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు తిప్పికొడుతున్న బీజేపీ? అసలు కోవర్టులు కాంగ్రెస్‌లోనే ఉన్నారనీ, వారంతా బీఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారనీ ప్రతివిమర్శలు చేస్తోంది. పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ , కేసీఆర్‌కు అనుకూలంగా కోవర్టు రాజకీయాలు చేస్తున్నారంటూ.. బీజేఎల్పీ లీడర్ మహేష్‌గౌడ్ ఆరోపించారు. 2014 లోకసభ ఎన్నికల్లో పరోక్షంగా అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి కవితకు మద్దతునిచ్చారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.అధికారంలో ఉన్నా, లేకపోయినా? ప్రధాన రాజకీయ పార్టీలను ఇప్పుడు కోవర్టుల అంశం కుదిపేస్తోంది. ఈ సమస్యంతో అప్పట్లో అతలాకుతలమైన హస్తం పార్టీ అధికారం దక్కించుకోగా, ఇప్పుడు బీఆర్ఎస్‌ను ఆ సమస్య వెంటాడుతున్నట్టు తెలుస్తోంది. మరి, ఏ పార్టీకి ఎవరు కోవర్టులున్నారు? ఎంతమంది ఉన్నారు? వాళ్లెవరు? అనే విషయం ఎలా బయటకొస్తుందో? ఎప్పుడు

## ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు నీచుడు



**ఇంటర్నెట్ డెస్క్:** మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడు అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనుడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు'. అని బండి సంజయ్ చెప్పారు. ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు హైదరాబాద్ వచ్చి ఇవాళ సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చాని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

## తెలంగాణ బియ్యానికి బ్రాండింగ్



**హైదరాబాద్ :** తెలంగాణలో సన్న వడ్ల దిగుబడి అధికంగా ఉంది. దీంతో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. 'తెలంగాణ బ్రాండ్' పేరుతో నాణ్యమైన బియ్యాన్ని మార్కెట్లో విక్రయించాలని డిసైడ్ అయింది. బీపీటీ, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం వంటి రకాలు మిల్లింగ్ చేసి సొంత బ్రాండ్‌తో విక్రయించాలని యోచిస్తోంది. సూపర్ మార్కెట్లు, కిరాణా, రేషన్ షాపులలో కూడా వీటిని అందుబాటులో ఉంచనున్నారు. ఏపీఎల్ కార్డుదారులకు మార్కెట్ ధర కంటే కాస్త తక్కువకే ఈ బియ్యాన్ని విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.తెలంగాణలో రాష్ట్ర అవసరాలకు మించి సన్న వడ్లు ఉత్పత్తి అవుతుండటంతో.. మిగులు ధాన్యాన్ని వినియోగించుకోవడానికి పౌరసరఫరాల సంస్థ వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. మిగులు ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి నాణ్యమైన బియ్యంగా 'తెలంగాణ బ్రాండ్' పేరుతో మార్కెట్లోకి విడుదల చేయాలని డిసైడ్ అయింది. ముఖ్యంగా బీపీటీ, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం వంటి అధిక డిమాండ్ ఉన్న సన్నబియ్యం రకాలను మిల్లింగ్ చేసి విక్రయించాలని డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం ఈ రకం బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థ ప్రత్యేకంగా నిల్వ చేసింది.వానాకాలం, యాసంగి సీజన్లలో తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు భారీ మొత్తంలో సన్నధాన్యం చేరింది. యాసంగి పంటతో పోలిస్తే వానాకాలం పంటలో నూకలు తక్కువగా వస్తాయి. దీంతో బియ్యం నాణ్యత మెరుగ్గా ఉంటుంది. ఈ కారణంగానే వానాకాలం వడ్లతో వచ్చిన బియ్యాన్నే 'తెలంగాణ బ్రాండ్' పేరుతో విక్రయించనున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఇది రైతులకు మంచి మద్దతు ధర లభించడానికి, అధిక దిగుబడికి ప్రోత్సాహం అందిస్తుందని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణ బ్రాండ్ బియ్యాన్ని కేవలం సూపర్‌మార్కెట్లు, కిరాణా దుకాణాల్లో మాత్రమే కాకుండా.. రాష్ట్రంలోని రేషన్ షాపుల్లోనూ విక్రయించనున్నారు. ప్రస్తుతం ఆహార భద్రత కార్డు (తెల్లకార్డు) ఉన్నవారికి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారికి త్వరలో కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏపీఎల్ కార్డుదారులు తమకు అవసరమైన 'తెలంగాణ బ్రాండ్' బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా మార్కెట్ ధరతో పోలిస్తే కాస్త తక్కువకే కొనుగోలు చేసేందుకు వీలు కల్పించనున్నారు. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో పొందడానికి సహాయపడుతుందని అధికారులు భావిస్తున్నారు.'తెలంగాణ బ్రాండ్' పేరుతో విక్రయించే బియ్యానికి ధర ఎంత నిర్ణయించాలన్న విషయంపై అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న వివిధ సన్నబియ్యం ధరలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. భారత ఆహార సంస్థ (ఈఅఎ)కి ధాన్యాన్ని విక్రయిస్తే డబ్బులు రావడానికి కనీసం ఆరు నెలల నుంచి ఏడాది వరకు సమయం పడుతుంది. కానీ తెలంగాణ బ్రాండ్‌తో బియ్యాన్ని నేరుగా విక్రయించడం ద్వారా త్వరగా ఆదాయం పొందవచ్చని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ బియ్యాన్ని విక్రయించేందుకు పౌరసరఫరాల శాఖ విస్తృత ప్రణాళికలను సిద్ధం

## సంపాదకీయం

# చుట్టుముడుతున్న యుద్ధాగ్ని జ్వాలలు

రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్‌ను హెచ్చరించినట్లుగానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ మాటలు డొనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్‌ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరుతనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బందిపెట్టాలని చూసిన ట్రంప్‌కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్- రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్- అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా, పాక్, బ్రిటన్‌లకు వెన్నులో వణుకు పుట్టించాయి. ఒక వైపు అమెరికా, బ్రిటన్ మరికొన్ని యూరప్ దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, భారత్‌లో మారణహోమం సృష్టిస్తున్న పాక్‌ను మందలించకుండా భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పాక్‌ను ఎదిరించేందుకు రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్‌పై ఈర్ష్యాద్వేషాలను ప్రదర్శిస్తున్న అమెరికా వైఖరి అసమంజసం. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎంతో అందమైన ప్రాంతం. ఉగ్రవాదులతో, జిహాదీ శిక్షణలో ఎలాంటి అభివృద్ధి సాధించకుండా పిఓకె నిస్తేజంగా మారిపోయింది. పిఓకె ప్రజలకు తినడానికి తిండిలేదు. విద్య, ఉపాధి అవకాశాలు లేవు. భారత్‌లోని జమ్మూ కశ్మీర్ ఇందుకు విరుద్ధం. కశ్మీర్ ప్రజలు టూరిజంతో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరంగా మారతాయో అక్కడ ప్రజలకు అర్థమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం. ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కశ్మీర్‌లో ఏదో జరిగిపోతుందనుకోవడం విడ్డూరం. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు కూడా భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్ నాథ్ సింగ్ వంటి వారు పిఓకె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండబద్దలు గొట్టినట్టు చెప్పారు. పిఓకెను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికాలు అభ్యంతరం చెప్పి, పాక్‌కు ఆయుధాలు సరఫరా చేసి భారత్‌పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి. రష్యా- ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్‌ను జెలెన్‌స్కీ ప్రత్యక్షంగానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంబికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్‌ను చేపట్టి రష్యాను భయపడేలా చేసింది. రష్యాలోని కీలకమైన క్రిమియా బ్రిడ్జిని ఉక్రెయిన్ కూల్చింది. 41 యుద్ధ విమానాలు, ఒక బ్రిడ్జిని ధ్వంసం చేసి పటిష్టమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్‌కు నాటో దేశాలు సహకారం అందించడం వలన జరిగే మహావిలయాన్ని ఊహించగలమా? రష్యా కూడా ఉక్రెయిన్‌కు చెందిన వందలాది మంది సైనికులను హతమార్చినట్టు ప్రకటించుకుంది. ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా చేసిన హెచ్చరిక ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చెప్పలేం. రష్యాకు యుద్ధంలో సహాయం చేయడానికి ఉత్తర కొరియా సంసిద్ధత వ్యక్తం చేసింది. వేలాది సైన్యం, ఆయుధాలతో కిమ్ రష్యాకు అండగా ఉండబోతున్నారు. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడి చేసి ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో విరుచుకుపడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణంలోకి నెట్టింది. ఉక్రెయిన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చిచెప్పారు. భారత్ -రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేకపోతున్నది. భారత దేశానికి అంతర్జాతీయంగా అన్నివిధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలిపినా, అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు అన్ని విధాలా సాయంచేసి నిజమైన స్నేహానికి నిర్వచనం చెప్పింది. అప్పటి సోవియట్ యూనియన్ నుంచి నేటి రష్యా వరకు భారత్‌కు వెన్నంటి ఉన్న మిత్ర దేశంతో భారత్‌ను వేరుచేయాలని అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తున్నది. ఆసియా, ఐరోపా ఖండాల్లో విస్తరించి ఉన్న రష్యా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో ఒక భాగం. కొన్ని దేశాల కుట్రల వలన, మిఖాయిల్ గోర్బచేవ్ విధానాల వలన ఎంతో ఖ్యాతి గాంచిన సోవియట్ యూనియన్ విడిపోయింది. 15 కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్‌లో రష్యా ఒక కీలకమైన దేశం. సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన రష్యా ఈనాటికీ మిగిలిన ప్రాంతాల కంటే అత్యధిక ఆయుధ, సైనిక బలగం గల దేశం. అప్పటి సోవియట్ యూనియన్ మాదిరిగా రష్యా కూడా ఒక అగ్రరాజ్యం. ప్రపంచంలోనే అత్యధిక విస్తీర్ణంగల దేశంగా మైదానాలతో, వ్యవసాయ భూములతో, సహజ వనరులతో తులతూగుతున్న రష్యా అంటే ఈనాటికీ కొన్ని దేశాలకు గిట్టదు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు రష్యాకు బద్ధశత్రువులు. ఇటీవల కాలంలో రష్యాపట్ల స్నేహ వైఖరిని ప్రదర్శించినట్లు నటించిన ట్రంప్ తన దుర్బుద్ధిని చాటుకున్నారు. రష్యా కు భారత్ మరింత సన్నిహితంగా మెలగడం అమెరికాకు నచ్చడంలేదు. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు ట్రంప్ అధికారంలోకి రావడానికి కృషి చేసారు. ఎన్నికల తర్వాత అక్రమ వలసదారుల పేరుతో భారతీయులకు సంకెళ్ళు వేసి, యుద్ధ విమానాల్లో వారిని భారత్‌కు పంపించి, ఘోరంగా అవమానించాడు. భారత్‌ను ప్రశంసిస్తూ, మోడీ తన మిత్రుడంటూనే అమెరికా అధ్యక్షుడయ్యాక ట్రంప్ భారత్‌కు వెన్నుపోటు పొడిచాడు. ట్రంప్ చేష్టలను తట్టుకోలేక అతని ఆప్తమిత్రుడైన ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌ను అభిశంసించి, గద్దె దించాలని, జెడి వాన్స్‌ను అధ్యక్ష స్థానంలో నిలబెట్టాలని ప్రయత్నించడం గమనార్హం. భారత్ విషయంలో కూడా ట్రంప్ ధోరణి సముచితంగా లేదు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా భారత్ తన సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నది. ఈ క్రమంలో రష్యా భారత్‌కు అన్ని విధాలా అండగా ఉంటున్నది. చైనా, పాకిస్తాన్, అజర్ బైజాన్, బంగ్లాదేశ్, టర్కీ వంటి దేశాలు భారత్‌పట్ల అకారణ విద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఒకప్పుడు ఇండో- చీనీ భాయ్‌భాయ్ అంటూనే 1962లో భారత్‌తో యుద్ధానికి తలపడి, భారత్ భూభాగాలను ఆక్రమించి చైనా నమ్మకద్రోహం చేసింది. టిబెట్ బౌద్ధ గురువు దలైలామాకు భారత్ ఆశ్రయమివ్వడమనే అంశంతో చైనా భారత్‌తో యుద్ధానికి దిగిందనే వాదనలో పసలేదు. భారత్ లోని ఈశాన్య ప్రాంతాన్ని తమ అధీనం లోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా నాడు చైనా యుద్ధం చేసింది. చికెన్ నెక్‌గా పిలవబడుతున్న సిలిగురి కారిడార్‌ను వివాదాస్పదం చేసి ఈశాన్య భారతాన్ని మింగేయడానికి డ్రాగన్ దేశం విస్తృతంగా ప్రయత్నిస్తున్నది. భారత భూభాగాలను తమవిగా పేర్లు మార్చుకుంటూ భౌగోళిక పటాలను సృష్టిస్తున్నది. పాక్‌తో అంటకాగుతూ భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తున్నది. ఇక పాకిస్తాన్ విషయం వేరే చెప్పాల్సిన అవసరం లేదు. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పటికీ, భారత్‌ను ఇంకా ఉగ్రవాదంతో ఇబ్బందులకు గురిచేస్తున్నది. భారత్‌లో కశ్మీర్ విలీనం రాజా హరిసింగ్ నేతృత్వంలో చట్టబద్ధంగా జరిగినా కశ్మీర్‌లోని కొంత భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. అదే పాక్ ఆక్రమిత కశ్మీర్.

## పలు ప్రత్యేకతల సమాహారం

# దుగ్గిరాల జీవనయానం



తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది. 1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు. నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "ష్ట్రవ వీఱతీతీశీతీ శీట +వర్బతీవ," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది. 1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముదు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు. తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామ లింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు. అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్న దానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు. ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న బ్రతికింది కేవలం నాలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.

# 'ప్రతిజ్ఞ' రూపకర్త పైడిమర్రి



మనదేశంలో ఉదయం దాదాపు ప్రతి పాఠశాలలో ప్రార్ధనా సమయంలో ఇంగ్లీష్ లోనో, తెలుగు లోనో, ఇతర భాషలలోనో తప్పనిసరిగా పిల్లలు చదివే "భారత దేశం నా మాతృభూమి, భారతీయు లందరూ నా సహోదరులు.." అనే "ప్రతిజ్ఞ" (ప్లెడ్జ్) రాసిన గొప్ప జాతీయ భావాలు కలిగిన రచయిత మాత్రం చాలా మందికి తెలియదు. ప్రతి రోజు విద్యార్థులు పాఠశాల దిన చర్యను ప్రారంభించే ముందు వందే మాతరం, జనగణమన జాతీయ గీతాలతో పాటు 'భారతదేశము నా మాతృభూమి..' అనే ప్రతిజ్ఞను సామూహికంగా చేసే విషయం నిత్య అనుసరణీయమే. వందేమాతరం రాసింది బంకించంద్ర ఛటర్జీ, జనగణమన రాసింది రవీంద్రనాథ్ ఠాగూర్ అని, సారే జహాసే అచ్ఛా రాసింది మహమ్మద్ ఇక్బాల్ అని పిల్లలను అడిగితే సమాధానం చెప్తారు. పాఠశాల క్విజ్ పోటీలలో తప్పక వేసే ప్రశ్నలు ఇవి. కానీ ప్రతిజ్ఞ రచయిత గురించి పుస్తకాలలో లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తెలియపరచకుండా ఉంచడమే బాధాకరం. తెలంగాణలోని నల్గొండ సమీపంలోని అన్నెపర్తిలో పుట్టడమే ఆయన చేసుకున్న పాపమో, లేక ఈ తెలంగాణ గడ్డకు కలిగిన శాపమో? నాటి పాలకుల పక్షపాత వైఖరియో తెలియదు కాని...జాతీయ భావం ప్రేరేపించే ప్రతిజ్ఞ యాభై ఏళ్లకు పైబడి పాఠ్య పుస్తకాల్లో ముద్రితమై కనిపిస్తున్నా అది రాసిన రచయిత పేరు దశాబ్దాలుగా ఎక్కడా ప్రస్తావించక పోవడం బాధాకరం. తెలుగుతో పాటు సంస్కృతం, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, గుజరాతీ, మరాఠీ.. తొమ్మిది భాషల్లోకి అనువాదమై, ఆరు దశాబ్దాల కిందటి నుంచే పాఠ్య పుస్తకాల్లో ప్రచురించిన ఈ ప్రతిజ్ఞను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే గుర్తించడం గమనార్హం. కారణం ఈ ప్రతిజ్ఞను రాసింది తెలంగాణ వాసి కావడమే. ఆయనే నల్గొండ జిల్లా, అన్నెపర్తికి చెందిన తెలుగు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు. వెంకట సుబ్బారావు (1916 జూన్ 10 – 1988 ఆగష్టు 13) 1916, జూన్ 10న పైడిమర్రి వెంకట రామయ్య, రాంబాయమ్మ దంపతులకు నల్లగొండ కేంద్రానికి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండ లోనే సాగింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో నిష్ణాతులు. హైదరాబాద్ రాష్ట్రం లోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం 1988 ఆగష్టు 13 న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన జమిందారీ, భూస్వామ్య వెట్టిచాకిరీని నిరసిస్తూ ఎన్నోకథలు రాశారు. ఆయన తన 18వ ఏటనే కాలభైరవుడు (1936) పేరున చిన్న నవల రాశారు. దేవదత్తుడు, తులసీదాసు, త్యాగరాజు మొదలైన పద్య కావ్యాలు, బ్రహ్మ చర్యము, గృహస్థ జీవితము, స్త్రీ ధర్మము, ఫిరదౌసి, తార, శ్రీమతి అనే నాటకాలు రాశారు. సింగపురీ నృకేసరీ శతకం, బాల రామాయణం మొదలైన రచనలు, అనేక అనువాద రచనలు కూడా చేశారు. గోలకొండ, సుజాత, ఆంధ్రపత్రిక, భారతి, నవజీవన్, ఆనందవాణి పత్రికలలో అయన రచనలు ప్రచురితమైనాయి. ఆయన పద్యాలు గోలకొండ కవుల సంచికలోను, కథలు ఉషస్సు కథా సంకలనం, తెలంగాణ తొలితరం కథలులో 'నౌకరి' కథ వచ్చింది. 1945లోనే ఉషస్సు కథల సంపుటిని వెలువరించారు. 1945-46 లలో నల్లగొండలో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్తు సభలలో ప్రముఖ పాత్ర వహించారు. పదవీ విరమణ తర్వాత సర్వేలు గురుకుల పాఠశాలలో కొంతకాలం స్వచ్ఛందంగా పనిచేశారు. 1962 చైనా యుద్ధ సమయంలో ఆయన విశాఖ పట్టణంలో ట్రెజరీ అధికారిగా పనిచేస్తున్న కాలంలో, విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిం చేందుకు పైడిమర్రి "ప్రతిజ్ఞ"కు రూపకల్పన చేశారు. రాసిన దానిని 1963లో విశాఖపట్నంలోని ఒక పాఠశాలలో తొలిసారిగా ప్రతిజ్ఞ చేయించారు. "ప్రతిజ్ఞ"ను ప్రముఖ రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు తెన్నేటి విశ్వనాథం దృష్టికి తీసుకెళ్లగా, సాహితీవేత్త అయిన అప్పటి విద్యాశాఖ మంత్రి, విజయ నగరం రాజాగా పేరు గాంచిన పీవీజీ రాజుకు అంద చేశారు. ఆయన నాటి ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డితో చర్చించారు. 1963లో "ప్రతిజ్ఞ" ను పాఠ్య పుస్తకాలలో చేర్చి ప్రతిరోజు ప్రార్ధనా సమయంలో చదివిం చాలని ఉత్తర్వులు జారీ చేసారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయ నిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహా మండలి సమావేశం జరిపి నపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించారు. 1965 తర్వాత కేంద్ర ప్రభుత్వం దీనిని ఇంగ్లిష్ లో పొందుపరచి దేశవ్యాప్తంగా అమలు చేశారు. పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలాను గుణంగా కొన్ని స్వల్ప మార్పులు జరిగి, కొన్ని గ్రాంథికం పదాల స్థానంలో వాడుక భాష వాడి, ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి తెచ్చారు. 1965 జనవరి 26 నుంచి దేశ వ్యాప్తంగా పాఠశాలల్లో చదువు తున్నారు. పాఠ్య పుస్తకాలలో ప్రచురిస్తున్న ప్రతిజ్ఞకు పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక 2014 నవంబరు 27న రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు తెలంగాణ సీఎం కెసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, 2015-16 విద్యా సంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అన్ని భాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలో జాతీయ ప్రతిజ్ఞతో పాటు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు.

## యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలి

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం),:** యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం రామగుండం (గోదావరిఖని)లోని సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,అగ్ని వీర్ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు సింగరేణి సంస్థ అవసరమైన స్థలం కేటాయించిందని, అదేవిధంగా నాణ్యమైన శిక్షణ యువతకు అందించేందుకు అవసరమైన నిధులను ఎన్టిపిసి రామగుండం సంస్థ స్పాన్సర్ షిప్ చేసినందుకు కలెక్టర్ అభినందించారు. ఏప్రిల్ మాసం నుంచి నేటి వరకు ఉచిత వసతి తో కూడిన శిక్షణ 140 మంది అభ్యర్థులకు అగ్నివీర్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు అందించామని అన్నారు. రాబోయే రోజుల్లో వీరికి ఫిజికల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన శిక్షణ కూడా ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అగ్ని వీర్ క్యాంపు విజయవంతంగా నిర్వహించిన సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. గత 2 నెలలుగా శిక్షణ శిబిరంలో అలవర్చుకున్న క్రమ శిక్షణ జీవితంలో కొనసాగించాలని కలెక్టర్ యువతకు సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే అగ్ని వీర్ రిక్రూట్మెంట్ పరిధిలో ఇక్కడ శిక్షణ అందుకున్న 140 మంది అభ్యర్థులు రాత పరీక్ష లో ఎంపిక కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విజయవంతంగా ఎంపిక జరిగినప్పుడే ఇటువంటి శిక్షణ శిబిరాలకు విలువ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఎన్ టి పి సి జనరల్ మేనేజర్ ప్రవీణ్ చౌహన్, రామగుండం ఏసిపి ఎం రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు**

**దుర్గం ప్రమీల నగేష్**

**అగ్నిధార న్యూస్,,,(పాలకుర్తి):** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని ఈసాల తక్కల్లపల్లిలో ఆదివారం రోజున సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం నగేష్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ అధ్యక్షులు గాలిపెల్లి దుర్గయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే దంపతులు హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడిన అనంతరం దుర్గం ప్రమీల నగేష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను వివరించారు. డాక్టర్ అంబేద్కర్ చిన్ననాటి నుండే చదువుపై మక్కువ కలిగి ఉన్నారని, ఆయనకు చదువు అంటే ఎంతో ఇష్టంఅని, ఆయన చదువును ఒక సాధనంగా భావించి సమాజంలో మార్పు తీసుకురావాలని చూశారని తెలిపారు. అంబేద్కర్ చిన్ననాటి నుండి చదువుపై ఉన్న మక్కువ ఆయనకు ఉన్నత విద్యను అభ్యసించేలా చేసిందని అన్నారు, తర్వాత ఆయన ఒక గొప్ప మేధావి, న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, సామాజిక సంస్కర్తగా ఎదిగారని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని అవమానాలు ఎదురైనా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువును వదల లేదన్నారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ 18 డిగ్రీలు పూర్తి చేసుకొని ప్రపంచంలోనే గొప్ప మేధావిగా ఎదిగారని కొనియాడారు. ఆయన ఇచ్చిన రాజ్యాంగం ద్వారానే మనమంతా స్వేచ్ఛ సమానత్వంతో బ్రతుకుతున్నామని తెలిపారు. అన్నగారిన వర్గాలు నిమ్న జాతులు మహిళలు నడివీధిలో తిరుగుతున్నామంటే అంబేద్కర్ పెట్టిన భిక్షనే అని అన్నారు. అంబేద్కర్ వెనుక రమాబాయి కృషి ఎంతో ఉందని, అమ్మ రమాబాయి త్యాగం గొప్పదని అన్నారు. వారి ఆశయాల కనుగుణంగా మనమంతా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలిపేల్లి శ్రీశైలం , ఆలయ ఫౌండేషన్ సీఈవో రాజేందర్, విగ్రహ దాత ఆసంపల్లి శ్రీనివాసు, శిలాఫలక దాత ఆరుముళ్ళ శ్రీనివాస్, మాదిగ మిత్ర మండలి ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, ఆల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు జే బీ రాజు, బిఎస్పి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య, నేతకాని మహర్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొల్ల రాజ్ కుమార్, దుర్గం కుమార్, డాక్టర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ సభ్యులు రెడ్డపాక రాములు, గాలిపల్లి వెంకటస్వామి, కాంపల్లి రాజలింగు, ఎస్ తిరుపతి మాజీ వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, మాజీ సర్పంచ్ ముక్కెర రాజకుమారి -శ్రీనివాస్ ,బోధిసత్వ సమాజ్ అధ్యక్షులు దాదామా, ఉపాధ్యక్షులు కొండగుర్ల మల్లేష్, సెక్రటరీ కామెర మల్లేష్, గాయనీ కామెర పద్మ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేయాలి ఉద్యానవన శాఖ అధికారి మౌనిక రెడ్డి

**అగ్నిధార న్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట పై ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ పంట కు గాను ఈ సంవత్సరం 3750 ఎకరాల సాగు లక్ష్యంగా ప్రభుత్వం ప్రోత్సాహకం అందించనుంది. ఇందుకుగాను గోద్రెజ్ ఆగ్రో వెట్ సంస్థను సంగారెడ్డి జిల్లాకు నియమిస్తూ ఎకరానికి 57 మొక్కల చొప్పున 90% రాయితీ పై అందిస్తూ, మొదటి 4 సంవత్సరాలకు నిర్వహణ ఖర్చు నిమిత్తం ఎకరానికి రూ. 4200 /- ప్రతి సంవత్సరానికి డ్రిప్ ఇరిగేషన్ రాయితీ పై ఇవ్వబడును. దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ప్రభుత్వం చే నియమించబడిన ఆయిల్ పామ్ కంపెనీ గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేస్తుంది . దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలం నీరు నిలువని లోతైన ఒండ్రు నేలలు అధిక సేంద్రీయ పదార్థం కలిగి నీరు తేలికగా ఇంకిపోయే గుణం కలిగి ఉండాలి ఉప్పు గల మురుగునీరు పోనటువంటి సముద్ర తీర ఇసుక నేలలు పనికిరావు ఈ పంటకు 22 నుండి 33 సెంటీగ్రేట్ ఉష్ణోగ్రత మిక్కిలి అనుకూలం సూర్య రష్మి రోజుకి ఐదు గంటలు ఉండాలి గాలిలో తేమ 60% కంటే ఎక్కువ ఉండాలి ఆయిల్ పామ్ ఎక్కువ దిగుబడి ఇచ్చుటకు సమృద్ధిగా సాగునీరు అవసరం వేసవికాలంలో కూడా పుష్కలంగా నీరు అందించే బోరు బావులు కింద సాగు చేయడం మేలు మూడు సంవత్సరాలు పైబడిన చెట్లకు వర్షాకాలంలో సుమారు 100 నుండి 150 లీటర్లు శీతాకాలంలో 160 నుండి 170 లీటర్లు వేసవికాలంలో 200 నుండి 265 లీటర్లు నీరు ప్రతిరోజు అందించాలి వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి వడగాల్పులు ఉంటే ప్రతిరోజు 300 నుండి 350 లీటర్లు నీరు అందించాలి ఒక ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటితో మూడు నుండి నాలుగు ఎకరాల ఆయిల్ చేపట్టవచ్చు పూర్తిగా ఎదిగిన ఆయిల్ పామ్ చెట్టు 15 నుండి 18 మీటర్లు ఎత్తు కలిగి సంవత్సరానికి సరాసరి 24 నుండి 30 ఆకులను ఉత్పత్తి చేస్తుంది.ఆకు సరాసరి పొడవు 6 నుండి 8 మీటర్లు ఆయిల్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల తర్వాత పుష్పించుట మొదలవుతుంది ఒకే చెట్టుపై ఆడ, మగ పూల గుత్తులు వేరువేరుగా వస్తాయి మొక్క నాటిన 36 నెలల తర్వాత మొదటి కోత ప్రారంభమై 25 నుండి 30 సంవత్సరాల వరకు దిగుబడిని ఇస్తుంది ఒక్కొక్క చెట్టుకి సంవత్సరానికి సరాసరి ఐదు నుండి 12 గలలు ఉత్పత్తి అవుతాయి సరాసరి గెల బరువు 25 కిలోలు. పంటకు సంబంధించిన సాంకేతిక సమాచారం ఈ అవగాహన సదస్సు ద్వారా ఉద్యాన శాఖ వారు గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉద్యాన అధికారి మౌనిక రెడ్డి, ఏవో సారిక, గోద్రెజ్ ఆగ్రోవేట్ ప్రతినిధులు ఏ ఈ ఓ లు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన తహసిల్దార్ ఆశాజ్యోతి

**అగ్నిధారన్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని జంబిగి కె గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తహసిల్దార్ ఆశాజ్యోతి, డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్,గృహ నిర్మాణ శాఖ ఏఈ లు టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ ఆశాజ్యోతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేగవంతంగా తమ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు జంబిగి గ్రామానికి 15 ఇండ్లు మంజూరైనట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవీన్ ఆత్మకమిటి డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్ యువ నాయకులు దత్తు పలువురు గ్రామ పెద్దలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ**

**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో వెల్దండ, పట్టణ కేంద్రానికి చెందిన 46 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకట గౌడ్ ఆధ్వర్యంలో పట్ట పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రషీద్, క్రిస్టల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్,శ్రీను, దాసరి మహేష్

## ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణ మాట్లాడుతూ, పాఠశాలలో ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు బోధన ఉంటుందని,విద్యార్థులకు వర్క్ పుస్తకాలు ,ఉచిత భోజనం,ఉచిత డ్రెస్లు,నోట్ బుక్ లు అందిస్తూ ఉపాధ్యాయుల కొరత లేకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, మాజీ ఉప సర్పంచ్ మదన్ మోహన్ రావు, కడల మల్లేష్,యూసుఫ్ బాబా,ఆవ గణేష్,నిజామోద్దీన్,మాజీ వార్డు సభ్యులు డొక్క లింగం, గౌసుద్దీన్, యువకులు పాండు, మార్చాల శ్రీనివాసులు,సత్యపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**అగ్నిధార న్యూస్,( వెంకటాపురం):** మండలంలోని ముకునూరు పాలెం గ్రామంలో ఉపాధి కూలీలకు ఆర్బిఐ ఆదేశాల మేరకు ఎస్బిఐ బ్యాంకు వారి సౌజన్యంతో వెంకటాపురం మండల కౌన్సిలర్, వాజేడు సిఎఫ్ఎల్ బొగ్గుల రామకృష్ణ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి సంపా దించిన వాటికి విలువను, గుర్తింపును ఆర్థిక అక్షరాస్యత తీసుకవస్తుందన్నారు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఆన్లైన్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఈ వెంకటేశ్వర్లు, ఎఫ్ ఏ కోడిరెక్కల రాంబాబు, మాజీ సర్పంచ్ బొగ్గుల కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## టి యు సి ఐ జిల్లా అధ్యక్షులుగా తోకల రమేష్,

**ప్రధాన కార్యదర్శిగా ఈసంపెల్లి రాజేందర్ లు ఎన్నిక**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** టి యు సి ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా తోకల రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఈసంపెల్లి రాజేందర్ లు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా మహాసభలో నూతన కమిటీని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షులుగా తోకల రమేష్, కార్యదర్శిగా ఈసంపల్లి రాజేందర్, గౌరవ అధ్యక్షులుగా గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ఎన్నిక కావడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గూడూరి వైకుంఠం, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య సహాయ కార్యదర్శిగా ఆడెపు శంకర్, పుల్లూరి నాగభూషణం, తూళ్ల శంకర్, కోశాధికారిగా ఇనుగాల రాజేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బుషిపాక దేవయ్య, మాటేటి పోషం, కలువల రాయమల్లు, కార్యవర్గ సభ్యులుగా మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, చిలుక రాజు, జి నరేష్ లతో మొత్తం 17 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**అనంతరం ఈ తీర్మానాలను చేయడం జరిగింది**

1) మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ ను తక్షణమే నిలిపివేయాలి , 2) స్కీం వర్కర్ లందరికీ కనీస వేతనాలు చట్టప్రకారం హక్కులు అమలు చేయాలి, 3) రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేయకుండా నిలిపివేసిన జీవోలను వెంటనే గెజిట్ చేయాలి, 3) పెద్దపెల్లి జిల్లా పరిధి కార్మికులందరినీ బి గ్రేడ్ పరిధిలోకి చేర్చి బి గ్రేడ్ వేతనాలను అమలు చేయాలి, 4) నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే నిలిపివేయాలి, 5) పని గంటల పెంపు, అధిక పని భారాన్ని వెంటనే నిలిపివేయాలని తీర్మానించారు. జూన్ 20, 21 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

## రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రక్త దాన శిబిరం

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** వంద రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరం లో రామగుండం ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ఆద్వర్యంలో రక్తదాన శిబిర నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఈ సంధర్భంగా 30 మంది రక్తదానం చేశారు. రక్త దానం చేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తో పాటు మున్సిపల్ సిబ్బంది చంద్రా రెడ్డి శంకర్ స్వామి సాయిరాం రాజ్ కుమార్ రవితేజ శ్రీ పాల్ కిరణ్ యుగాంత్ శ్రావణ్ , మధు శ్రీ కాంత్ కోటయ్య సత్యనారాయణ తో పాటు కాంట్రాక్టర్లు గంగరాజు , తేజ మెరుగు రాజేష్ పాత్రికేయులు వాసు ఉన్నారు. రక్తదానం చేసిన వారిని అదనపు జిల్లా కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ అభినందించడం తో పాటు ప్రశంశా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అమూల్ స్వాతి స్టాఫ్ నర్స్ సాయి వర్షిణి లాబ్ టెక్నీషియన్ రాజు, తడితరులు పాల్గొన్నారు.


## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేత

**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లెల్ల గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జిల్ల ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మ కొండా రాములు తో కలిసి ప్రోసిడింగ్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తిరుపతి గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవి గౌడ్, ఎముక రవి, మహేందర్, నాపమల్లయ్య, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మహిళలు పాల్గొనడం జరిగింది.

## గ్రేట్ పర్సన్ శివ అంటూ కొనియాడిన గవర్నర్ జిష్ణు దేవు వర్మ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో కల్వకుర్తి పట్టణానికి చెందిన శివకుమార్ కలిశారు. జాతీయ యువజన అవార్డు అందుకున్న నేపథ్యంలో ప్రత్యేకంగా రాజ్ భవన్ కు ఆహ్వానించి అభినందించినట్లు శివ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు.అనంతరం శివకుమార్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, రైతులకు వ్యవసాయ సమాచారం వీడియోల ద్వారా చేస్తున్న కృషి పై ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. యువత సామాజిక సేవ రంగంలో తమ ముద్రను చూపించాల్సిన అవసరం ఉందని, యూట్యూబ్ ద్వారా వేలాది మంది రైతులకు వ్యవసాయ పంటల దిగుబడి పెంచే ప్రయత్నాన్ని అభినందించినట్లు శివ తెలిపారు.అవయవ దానం చేసిన అంశాన్ని చర్చించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ భుజం తట్టి గ్రేట్ పర్సన్ అని కొనియాడారని అన్నారు. రానున్న రోజుల్లో కల్వకుర్తి లో నిర్వహించే సేవా కార్యక్రమంలో సైతం పాల్గొంటాను అని గవర్నర్ తెలిపారని అన్నారు. దాదాపుగా గవర్నర్ తో 20 నిమిషాల పాటు భేటీ అయ్యానని శివ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, సేవా బృందం సభ్యుడు లక్ష్మి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కరరావు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన ఆరే కంటి ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న జూపల్లి భాస్కర్ రావు మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి భాస్కర్ రావు యువసేన సభ్యుల ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, భాస్కర్ రావు యువసేన సభ్యులు సిరాజ్. ప్రశాంత్ మరియు నిరంజన్ బోరింగ్. మేస్త్రి లింగమయ్య. మేస్త్రి నిరంజన్. కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పవన్ కుమార్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన 23 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పట్ట పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్, జైపాల్ రెడ్డి, ఇస్తరి, ఐలెన్, సంతోష్, శేఖర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు





**1350 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టలు అందజేత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో కల్వకుర్తి, వెల్దండ, చారగొండ, మండలాలకు చెందిన 1350 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాలకు చెందిన 1350 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.
పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇంకా ఎవరైనా అర్హులకు రానట్లయితే వారికి కూడా విడతలవారీగా వచ్చే విధంగా తాను కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు, రైతులకు అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, జిల్ల, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మకొండ రాములు, సంజీవ్ యాదవ్, మాజీ మండలాధ్యక్షుడు పవన్ కుమార్ రెడ్డి, రాజేష్ రెడ్డి,వెల్దండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, బాల్ రెడ్డి, దామోదర్ గౌడ్, పుట్ట శేఖర్, పర్వత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్ముల శ్రీకాంత్, సతీష్, శానవాజ్ ఖాన్, వెల్దండ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రషీద్, తిరుపతి రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్ చంద్రకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలరాజు,

# కూనంనేని పై అనర్హత పిటిషన్ కొట్టివేత.. నిజాయితీ గెలిచింది. సిపిఐ హర్షం.. అభినందన

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే అఫిడవిటి పై నందులాల్ అగర్వాల్ వేసిన పిటిషన్ తెలంగాణ హైకోర్టు కొట్టివేతపై సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేశ్, ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కోర్టులో విజయం సాధించిన సాంబశివరావుకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పిటిషన్ కొట్టివేత సందర్భంగా వనపర్తి ఆఫీసులో అభినందన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరవధిక నిరాహార దీక్ష చేశారని, బయ్యారం గనుల అవినీతిపై అలుపెరుగని పోరాటం సాగించిన మచ్చలేని నేత సాంబశివరావు అన్నారు. ఆయన ఎన్నికల అఫిడవిట్ తప్పని, ఎమ్మెల్యే ఎన్నిక కొట్టివేయాలని నందులాల్ అగర్వాల్ హైకోర్టులో పిటిషన్ వేయటం సూర్యుని మీద బురద వేయటం వంటిదన్నారు. ఆయన ఎప్పటికీ తప్పు చేయరని ఎన్నికల పిటిషన్ కొట్టివేత ద్వారా మరోసారి రుజువైందన్నారు. రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీ తరఫున చట్టసభలో ఏకైక ప్రతినిధిగా పీడిత తాడిత ప్రజల గొంతుకగా ఆయన పని చేస్తున్నారన్నారు. ఇది సహించని ధనస్వామ్య వర్గాలు కుట్రపూరితంగా కూనమనేని పై కేసు వేయించాయని, కోర్టు తీర్పు వారికి చెంపపెట్టు అన్నారు. వారి కుట్రలు బద్దలు



అయ్యాయన్నారు. నందులాల్ అగర్వాల్ బే షరతుగా సాంబశివరావుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా ఉప కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ సీనియర్ నేత పృథ్వీనాథం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, వనపర్తి డివిజన్ కార్యదర్శి వంశీ, పట్టణ మహిళా సమాఖ్య కో కన్వీనర్ శిరీష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ

ఇప్పుడు రిలయన్స్ జియో మార్కెట్లో సంచలన సృష్టించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి లక్ష్యం భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ పరిశ్రమపైనే. ఫోన్ పరిశ్రమలో ముఖ్యాంశాలుగా నిలిచిన ముఖేష్ అంబానీ నేతృత్వంలోని కంపెనీ ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ విభాగంపై దృష్టి సారించింది. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ ప్రపంచం కొనసాగుతోంది. రోజురోజుకు మార్కెట్లో సరికొత్త మొబైళ్లు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఫీచర్స్‌ను ఉపయోగించి బడ్జెట్ ధరల్లో విడుదల చేస్తున్నాయి మొబైల్ తయారీ కంపెనీలు. ఇప్పుడు రిలయన్స్ జియో మార్కెట్లో సంచలన సృష్టించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి లక్ష్యం భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ పరిశ్రమపైనే. 4+, 5+, ఫీచర్ ఫోన్ పరిశ్రమలో ముఖ్యాంశాలుగా నిలిచిన ముఖేష్ అంబానీ నేతృత్వంలోని కంపెనీ ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ విభాగంపై దృష్టి సారించింది. కంపెనీ గతంలో అనేక స్మార్ట్‌ఫోన్‌లను కూడా విడుదల చేసినప్పటికీ, జియో ఫోన్ 5+ వార్తల్లో నిలుస్తోంది ఎందుకంటే ఇది సాధారణంగా రూ.30,000 లేదా అంతకంటే ఎక్కువ ధర ఉన్న ఫోన్‌లలో మాత్రమే కనిపించే ఫీచర్స్ కలిగి ఉంది. ఇది రూ. 2500 ధరల్లో అందుబాటులో ఉండవచ్చని తెలుస్తోంది. వస్తున్న లీకుల ప్రకారం.. జియో ఫోన్ 5+లో 200-మెగాపిక్సెల్ వెనుక కెమెరా ఉండవచ్చని తెలుస్తోంది. ఇది చాలా హై-ఎండ్ ఫోన్‌లు మాత్రమే కలిగి ఉంటుంది. దీని అర్థం జియో ఫోన్ 5+ మంచి నాణ్యతతో కూడిన ఫోటోలు తీయగలదని




తెలుస్తోంది. దీనికి 32వీూ ఫ్రంట్ కెమెరా ఉంటుంది. ఇది ఈ రోజుల్లో చాలా మిడ్-రేంజ్ ఫోన్‌ల కంటే ఎక్కువ. ఈ ఫోన్‌కు ఞూ= -లాంటి" కెమెరా ఉండవచ్చు.బ్యాటరీ కెపాసిటీ: జియో ఫోన్ 5+ 7200ఎూస్త్ర బ్యాటరీతో వస్తుందని చెబుతున్నారు. ఇప్పుడు రూ. 10,000 లోపు ఫోన్‌లో మీరు అరుదుగా చూసే బ్యాటరీ పరిమాణం ఇది. ఇది పవర్ బ్యాంక్‌లో మీరు ఆశించే బ్యాటరీ పవర్. ఇది 120ఔ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుందని వ్యాపిస్తున్న పుకార్ల ద్వారా తెలుస్తోంది. విద్యుత్ సరిగ్గా ఉండని ప్రాంతాల్లో నివాసించే వారికి, సమయానికి ఛార్జర్‌ను కూడా తీసుకెళ్లలేని వారికి ఎంతో ఉపయోగంగా ఉండవచ్చు.ఈ జియో ఫోన్ 5+ మీడియాటెక్ డైమెన్సిటీ చిప్‌తో నడుస్తుందని, ఇది రోజువారీ పనులు, యూట్యూబ్, లైట్ గేమింగ్, మల్టీ టాస్కింగ్‌కు సరిపోతుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. మోడల్‌ను బట్టి =ూవీ 16+దీ వరకు, స్టోరేజ్ 512+దీ వరకు ఉండవచ్చని తెలుస్తోంది. డిస్‌ప్లే సైజ్.. ఇక ఈ స్మార్ట్‌ఫోన్ 5.5-అంగుళాల డిస్‌ప్లేను 120ఎఓ రిఫ్రెష్ రేట్‌తో కలిగి ఉండే అవకాశం ఉంది. ఇది ఈ ధర శ్రేణికి అసాధారణం. ఇందులో పూర్తి 5+ సపోర్ట్, డ్యూయల్-బ్యాండ్ ఔఱ-ఖీఱ, బ్లూటూత్ 5.2 మరియు రివర్స్ ఛార్జింగ్ కూడా ఉంటాయట. దీని ద్వారా మీరు ఇతర ఫోన్‌లను ఛార్జ్ చేయవచ్చు. జియో నుంచి వచ్చే ఈ ఫోన్‌లో ఈ ఫీచర్స్ అన్ని ఉన్నట్లయితే స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వరూపాన్నే మారుస్తుంది. ఇక బేస్ మోడల్ ధర రూ.4,999, రూ.5,999 మధ్య ఉండవచ్చని వినియోగదారులు భావిస్తున్నారు.

## మహిళా పెట్రోల్ బంక్ ట్రయల్ సేల్ నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )" జిల్లా లో తొలిసారిగా సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోలు బంక్ ను నడిపించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని , త్వరలో ప్రారంభం కానున్న దని తెలిపారు.ట్రయల్ సేల్ అనంతరం వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పెట్రోల్ బంక్ మొట్ట మొదటిసారిగా మహిళల చేత నడిపించబడు తుందన్నారు.సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ లో పెట్రోలు బంకు నిర్మాణం ఇప్పటికే పూర్తయిందిదని, మొత్తం 14 మంది మహిళల సిబ్బంది పనిచేస్తున్నారని, అందులో ఇద్దరు మహిళలు మేనేజర్లుగా, పన్నెండు మంది మహిళలు ఆపరేటర్లుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ పెట్రోల్ బంకు నిర్వహణ ద్వారా మహిళల కుటుంబాలు ఆర్థికంగా బలపడే అవకాశాలు ఉన్నాయన్నారు.త్వరలోనే పెట్రోల్ బంకుకు సెక్యూరిటీ నియమిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వాహనంలో డీజిల్ పోయించుకొని తన సొంత డబ్బులను ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పి.డి.డి ఆర్ డి ఒ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఒ జంగారెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థలలో సమస్యలు పరిష్కరించాలి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి పి.డి.ఎస్.యు, ఏ.ఐ.వై.ఎఫ్,డి.వై.ఎఫ్.ఐ విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులువెంకటేష్,కుతుబ్, రాఘవేంద్రలు మాట్లాడుతూ వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలో వేలకు వేలు ఫీజుల దోపిడి చేస్తూ పాఠశాలలో పుస్తకాలు, బెల్టు,షూ, యూనిఫాములను విక్రయిస్తూ,విద్య హక్కు చట్ట ప్రకారం పేద విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని,విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది కాబట్టి విద్యార్థులకు కావలసిన పుస్తకాలు,ఏకరూప దుస్తులు అందించే ఏర్పాట్లు చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, ఉన్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించి సరైన విద్యా బోధన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాల అభివృద్ధి కై, మరమత్తులకై మంజూరు చేసిన నిధుల అవకతవకల పై ఆడిట్ నిర్వహించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ని కోర్యామన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎలాంటి పోరాటాలు చేయడానికైనా సిద్ధమన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ లో బడి బాట



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** సోమవారం బడిబాటలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది... అనంతరము గ్రామంలోకి వెళ్లి ఎస్సీ కాలనీ, ఇస్లాంపుర, శ్రీపాద చౌక్, బస్టాండ్ ఏరియా.... మొదలగు ప్రాంతాలు ఇల్లిల్లు తిరిగి... 15 అడ్మిషన్లు నూతనముగా చేపించడం జరిగింది.... ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, శ్రీ విజయ్ కుమార్ గారు, ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు రాజేశ్వరరావు,సతీష్, రమేష్, మల్లేశ్వరరావు, నంబయ్య, నఫీజ్ పాష, భరత్ కుమార్, శంకర్, ఈశ్వరయ్య, ఎండి ఖలీక్, రజనీవందన, రేణుక... మొదలగువారు పాల్గొన్నారు..

మంగళవారం 10 జూన్ 2025

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# మౌలిక వసతుల ప్రక్రియ వేగవంతం చేయాలి

**కరీంనగర్ :** జిల్లాలోని వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం మరమ్మతులు మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్షించారు. వివిధ కార్యక్రమాలు, పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు, టాయిలెట్స్, కిచెన్ షెడ్, వివిధ ప్రభుత్వ భవనాల మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణాలకు పనులు మంజూరు చేశామని తెలిపారు. ఈ పనులకు సంబంధించిన గ్రౌండింగ్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఏఈలు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులు మొదలయ్యేలా చూడాలన్నారు. ఇది వరకే మొదలైన పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాల్లోకి తరలించాలని ఆదేశించారు. అక్కడ అవసరమైన మరమ్మతులు చేయిస్తామని, టాయిలెట్స్ నిర్మిస్తామని, నీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నందున మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అన్ని ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షం కారణంగా నీరు నిలవకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను తనిఖీ చేయాలని సూచించారు.

**ప్రజావాణికి 304 దరఖాస్తులు:**

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. 304 మంది అర్జీలు సమర్పించగా కొన్ని దరఖాస్తులు అక్కడికక్కడే పరిష్కరించారు. ఆన్లైన్లో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డి.ఎం.డబ్ల్యు.ఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.







## ఏరియా వర్క్ షాప్ లో.. ఫాటల్ ఫ్రీ జోన్ -2025

**ఉద్యోగులందరూ..రక్షణతో పని చేయాలి.ఏరియా జీ.ఎం.జీ.దేవేందర్**

**అగ్ని ధార న్యూస్,జూన్ 9, మందమర్రి మండలం** ఏరియా వర్క్ షాప్ లో ఫాటల్ ఫ్రీ జూన్ -2025 నెలగా మార్చడానికి ఉద్యోగులందరూ రక్షణతో పని చేయాలని జీ.ఎం.జి. దేవేందర్ కోరారు. సోమవారం వర్క్ షాప్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక భద్రత అవగాహన సదస్సులో జీ.ఎం.జి. దేవేందర్ పాల్గొని మాట్లాడారు.ప్రతి సంవత్సరం జూన్ మాసంలో సింగరేణి సంస్థలో ఎదో ఒక చోట, గనిలో ప్రమాదాలు జరిగి కార్మికుల మరణాలు సంభ విస్తున్నాయని తెలిపారు.ప్రమాదాల నివారణకే మూడు సంవత్సరాలుగా ప్రతి జూన్ మాసంలో..ఫాటల్ ఫ్రీ జూన్ పేరుతో ఉద్యోగుల్లో రక్షణపై అవగాహన పెంచుతామన్నారు. ఉద్యోగుల రక్షణ సంస్థ బాధ్యత అని,ఉద్యోగులు రక్షణతో కూడిన పని చేయాలని,ఉద్యోగుల రక్షణపై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని చెప్పారు.రక్షణ అనేది వారి ఇంటి నుంచి ప్రారంభం కావాలని సూచించారు.ఉద్యో గులు భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడా లని కోరారు. ఈ కార్యక్రమంలో.. జి.ఎం(సేఫ్టీ)బి పి ఏ రీజియన్,రఘు కుమార్,ఏజీఎం(ఈ ఎం)ఎం.ఎం ఏరియా,వై వెంకట రమణ,ఏరియా సేఫ్టీ ఆఫీసర్,మాటూరి రవీందర్,వర్క్ షాప్ ఇంచార్జ్ వి దూప్ సింగ్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ భీమనాదుని సుదర్శన్,పిట్ కార్యదర్శులు ప్రభాకర్ శర్మ,ఏరియా వర్క్ షాప్ అధికారులు దండే సదానందం,ఈఈ (ఈఎం),వి.హరికృష్ణ మరియు నాగుల శ్రీనివాస్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో.. మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్

**100 రోజుల ప్రణాళికలో భాగంగా..**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 9** మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో.. మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు వర్కర్ల, మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం దృశ్య హెల్త్ క్యాంపు,వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు,డాక్టర్ విష్ణు తేజ మాట్లాడుతూ...రోగా లక్షణాలు లేకపోయినా ప్రతి నెల క్రమం తప్పకుండా.. వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సూచించారు.100 రోజుల ప్రణాళికలో భాగంగా..మందమర్రి మున్సిపాలిటీ లోని, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున,ప్రతినెల ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో..సానిటరి ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్,రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్,హెల్త్ అసిస్టెంట్ ఎం.ఏ.సమీర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏం. గోపికృష్ణ,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మెప్మా ఆర్పీలు,వైద్య ఆరోగ్య శాఖ నుండి ఎస్ కళావతి,హెల్త్ సూపర్వైజర్,ఏ.ఎన్.ఎం సుజాత మరియు ఆశలు పాల్గొనడం జరిగింది.

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు,

**హైదరాబాద్ :** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టయ్యారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో హైదరాబాద్ జర్నలిస్టు కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లిన ఏపీ పోలీసులు సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేనిని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి ఆయనను ఏపీకి తరలిస్తున్నారు. కొమ్మినేనిపై తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.ఓ టీవీ ఛానెల్‌లో డిబేట్ సందర్భంగా రాజధాని ప్రాంతంపై, అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేశారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. దళిత మహిళలను అవమానించారన్న ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద తాడికొండ పోలీసులు కేసు నమోదు చేశారు. సాక్షి టీవీపై సైతం కేసు నమోదు అయింది. మహిళలపై అనుచిత వ్యాఖల చేసిన కేసులో కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస్, సాక్షి యాజమాన్యంపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. 79, 196(1), 353(2), 299, 356(2), 61(1)ఃబొ, 67 ఎం-2008, 3(1)(ఙ), ాఅ, ా ఖూం ంఇబి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు.ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారని తనను అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసులను కొమ్మినేని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ ఎందుకు వచ్చారని సైతం పోలీసులను గట్టిగా అడిగారు. మీపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది, కేసు దర్యాప్తులో భాగంగా అరెస్ట్ చేసినట్టు పోలీసులు ఆయనకు తెలిపారు. తనను ఏ కేసులో అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించినా పోలీసులు తనకు సమాధానం చెప్పలేదని వాపోయారు. ఎఫ్ఆర్ కాపీని చూపించిన వెంటనే ఆయనను అరెస్టు చేసి పోలీసు వాహనంలో విజయవాడకు తరలిస్తున్నారు. ఇటీవల డిబేట్ సందర్భంగా అమరావతి మహిళలు వేశ్యలు అంటూ విశ్లేషకులు కృష్ణం రాజు చేసిన వ్యాఖ్యల్ని సాక్షి యాజమాన్యం ఇప్పటికే ఖండించినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని, సమస్యలు కొని తెచ్చుకోవడమేనని కొమ్మినేని శ్రీనివాసరావు సైతం ఆ వ్యాఖ్యల్ని ఖండించారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా పాలన సాగిస్తుందని కొమ్మినేని అన్నారు. తాను సీనియర్ సిటిజన్‌నని, సీనియర్ జర్నలిస్ట్ నని.. అయినా తన వరకు రెడ్‌బుక్ రాజ్యాంగం వచ్చిందని వ్యాఖ్యానించారు. తనపై నమోదైన కేసుకు సంబంధించి వివరాలు, ఫిర్యాదుదారు వివరాలు పోలీసులు చెప్పడం లేదన్నారు. ప్రజా గళాన్ని వినిపించేందుకు తాను డిబేట్ లలో పాల్గొంటానని.. తనను అడ్డుకోవడం ప్రజాస్వామ్య ఉల్లంఘనేనని తన అరెస్ట్ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు.

## బస్ పాస్ ధరలను భారీగా పెంచిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి


**హైదరాబాద్ :** ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి సంస్థ షాకిచ్చింది. బస్ పాస్ ధరలను భారీగా పెంచింది. ఈ మేరకు బస్ పాస్ లపై ఆర్టీసి ప్రకటన చేసింది. ఇకనుంచి ఆర్టీసి బస్ పాస్ ధరలను 20 శాతం పెంచుతూ టిజీఎస్ఆర్టీసి యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. సామాన్య ప్రజలతో పాటు, స్టూడెంట్ పాస్ ధరలను కూడా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఆర్డినరీ బస్ పాస్ ధరను రూ.1,150 నుండి రూ.1,400 కు, మెట్రో ఎక్స్ ప్రెస్ పాస్ ధరను రూ.1300 నుండి రూ.1600 కు, మెట్రో డీలక్స్ పాస్ ధరను రూ.1450 నుండి రూ.1800 కు పెంచింది. పెరిగిన ధరలు ఈరోజు నుండే అమల్లోకి రానున్నట్టు ఆర్టీసి యజమాన్యం తెలిపింది. అయితే, బస్ పాస్ ధరలను పెంచడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## వాకిడి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయం

**వనపర్తి :** డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందున వెనుకబడిన కులాల సమాఖ్య బీసీ ఫెడరేషన్ ) ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి ఘనంగా ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి డాక్టర్ వాకిడి శ్రీహరి ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అదేవిధంగా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లను కేటాయించాలని అదే పద్ధతిలో మిగతా రాజకీయ పార్టీలన్నీ కూడా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించి బీసీల పట్ల నిజాయితీలు నిరూపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గౌ సోనియా గాంధీ రాహుల్ గాంధీలకు మరియు గౌ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు . మిగతా పార్టీలు కూడా అదే విధంగా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సూచించారు . వెంటనే బీసీల కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అన్ని ప్రతిపక్ష పార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ, ఏర్పుల తిరుపతి యాదవ్ బోలె మోని అంజి తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు తీసుకున్న 24 గంటల్లోనే రాజీనామా

**హైదరాబాద్ :** భారీ చిత్రాలకు కూడా పర్సంటేజ్ అనే విధానాన్ని తీసుకురావాలని ఎగ్జిబిటర్లు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీనికి నిర్మాతలు ఒప్పుకోవడం లేదు. ఈ పద్ధతిని గనక అమలు చేస్తే తాము తీవ్రంగా నష్టపోతామని వారు వాపోతున్నారు. ఈ వివాదం వల్ల సునీల్ నా రంగ్ తన పదవికి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన 24 గంటల్లోనే నారంగ్ ఈ నిర్ణయం తీసుకోవడం నిజంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. " నాకు సంబంధం లేకపోయినా సింగిల్ థియేటర్స్ వివాదంలోకి నన్ను లాగుతున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని" సునీల్ తన అంతరంగీకుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇటీవల బంద్ వార్తలు వచ్చిన నేపథ్యంలో.. దాని వెనుక ఆ నలుగురు ఉన్నారంటూ జరిగిన ప్రచారం కూడా సునీల్ ను కలతకు గురి చేసినట్టు తెలుస్తోంది. ఆ నలుగురిలో సునీల్ కూడా ఉన్నారని ప్రచారం జరిగింది. అది ఆయనను తీవ్రంగా బాధపెట్టిందని సమాచారం.. ఆ వ్యాఖ్యలపై దిల్ రాజు, అరవింద్ లాంటి వాళ్లు రోజుల వ్యవధిలో విలేకరుల ముందుకు వచ్చి తమ వాణి వినిపించినప్పటికీ.. సునీల్ మాత్రం సైలెంట్ అయ్యారు.. ఇక ఇటీవల చాంబర్ ఆఫ్ కామర్స్ కొత్త కార్యవర్గం విలేకరుల సమావేశం నిర్వహించింది. అందులో శ్రీధర్ అనే వ్యక్తి చేసిన వ్యాఖ్యలు సునీల్ ను తీవ్రంగా వేదనకు గురిచేసాయి.. పెద్ద హీరోలను లక్ష్యంగా చేసుకొని శ్రీధర్ ఆరోపణలు చేశారు. శ్రీధర్ చేసిన వ్యాఖ్యల వెనుక సునీల్ ఉన్నారని ప్రచారం జరిగింది. ఆ ప్రచారం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో ఏకంగా ఆయన రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీకి తెలియజేశారు.సునీల్ రాజీనామాకు కారణమైన వివాదం ఏపీలో మొదలైంది. జూన్ 1 నుంచి థియేటర్లను మూసివేస్తామని వార్తలు వచ్చాయి. చిన్న సినిమాలు తక్కువ కాదని.. పెద్ద సినిమాల మాదిరిగానే పర్సంటేజ్ ఇవ్వాలని ఎగ్జిబిటర్స్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ వల్ల సినీ పరిశ్రమ రెండు వర్గాలుగా విడిపోయింది. ఈ వివాదం నేపథ్యంలో సినిమా పరిశ్రమలో పనిచేసే పెద్దలు సమస్య పరిష్కారానికి కృషి చేయకుండా.. ఎవరికి వారుగా దూరం జరిగిపోయారు.. ఈ వివాదం ఏప్రిల్ 19న ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లాలో మొదలైంది. తూర్పుగోదావరి జిల్లాలోని అనుశ్రీ ఫిలిమ్స్ అధినేత సత్యనారాయణ ఈస్ట్ గోదావరి జిల్లాలో



డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ గా కొనసాగుతున్నారు. ఒక సందర్భంలో థియేటర్లను బంద్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తొలిసారిగా వ్యాఖ్యానించారు. అది కాస్త చినికి చినిగి గాలి వానలాగా మారింది. చివరికి నైజాం దాకా విస్తరించింది.. నైజాం ఏరియాకి గుండెకాయ లాంటి హైదరాబాదులో ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లు ను ఒక వేదిక బతుకు తీసుకొచ్చి చాంబర్ ఆఫ్ కామర్స్ అనేక సందర్భాల్లో చర్చలు జరిపింది. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. ఒకానొక దశలో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్స్ మధ్య విపరీతమైన గొడవలు వచ్చాయి. దీని అందరికి కారణం పర్సంటేజ్, రెంట్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ఎగ్జిబిటర్ల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని.. దానికోసం ఒక కమిటీని నియమిస్తామని చాంబర్ ఆఫ్ కామర్స్ కీలక ప్రకటన చేసింది. మే 24 లో సమావేశం నిర్వహించి చర్చలు కూడా జరిపింది.. ఇక ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఒక లేఖ వచ్చింది. దీంతో మే 25, మే 26న అల్లు అరవింద్, దిల్ రాజు వరుసగా విలేకరుల సమావేశాలు నిర్వహించి తమ వివరణ ఇచ్చుకున్నారు.." ఆ నలుగురిలో మాకు స్థానం లేదు. అసలు అందులో మేము లేము. పవన్ కళ్యాణ్ సినిమా ఎవరు అడ్డుకుంటారు. అడ్డుకునే స్థాయి ఎవరికి ఉంది" అని వారి వ్యాఖ్యానించారు.. అయితే థియేటర్ల నిర్వహణ వ్యయం అంతకంతకు పెరగడం.. ప్రేక్షకుల సంఖ్య తగ్గిపోవడం.. ఓటిటికి వెంటనే సినిమాలు వచ్చేయడం వల్ల తమకు నష్టం జరుగుతోందని థియేటర్లో ఓనర్లు చెబుతున్నారు. అయితే థియేటర్ ఓనర్ల సమస్యలు గాలికి వెళ్ళగా.. సినిమా పరిశ్రమలోని పెద్దలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఈ సమస్యలు 40 రోజులుగా సాగుతున్న వ్యవహారంలో తెరపైకి వచ్చినప్పటికీ.. పరిష్కార మార్గం మాత్రం కాన రాలేదు.. అప్పటికి దిల్ రాజు చెప్పినట్టుగానే.. ఫలు దఫాలుగా జరిగిన చర్చలు ఎటువంటి ఫలితం లేకుండానే అర్ధాంతరంగా ముగిసిపోవడం విశేషం.. థియేటర్ లలో ప్రేక్షకులు సినిమా చూపించేలాగా పరిస్థితులు కనిపించడం.. సినిమాల బడ్జెట్ ను నియంత్రణలో ఉంచడం వంటి చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యలను పరిష్కరించడానికి సాధ్యమవుతుంది. లేకుంటే నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకునేదాకా వస్తుంది.

# లాయర్ కిడ్నాప్ కేసులో ట్విస్ట్ నారాయణే డబ్బులు ఇవ్వాలని బాధితులు

**రంగారెడ్డి :** వనస్థలిపురంలో సంచలనం రేపిన అద్వకేట్ నారాయణ కిడ్నాప్ కేసులో ట్విస్ట్ జరిగింది. బాధితురాలు లక్ష్మి అద్వకేట్ పాలడుగు నారాయణ ఒక మోసగాడని ఆరో?పించారు. దేశ రక్షణ కొరకై జీవితాంతం శ్రమించి ఆర్మీగా రిటైర్ కాగా వచ్చిన డబ్బులు మోసపూరితంగా కాజేసిన ఘనుడని అంటోంది. 2019లో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఆర్మీలో పనిచేసే రిటైర్ అయ్యాడు. అతనికి వచ్చిన డబ్బుతో పాటు మరికొంత జమ చేసుకొని పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్నాడు. అయితే వనస్థలిపురంలో నివసించే బంధువైన పాలడుగు నారాయణ అనే న్యాయవాది వెంకటేశ్వర్లుకు దూరపు బంధువు. కాగా 2019లో మీకు భూమి ఇప్పిస్తానంటూ నమ్మించి రిటైర్ అయ్యాక వచ్చిన డబ్బు ను 35 లక్షల ను వెంకటేశ్వర్లు నుండి నారాయణ తీసుకున్నాడు. అప్పటినుండి భూమి ఇప్పించకపోగా వీరిని తిప్పసాగాడు .వెంకటేశ్వర్లు, ఆయన భార్య లక్ష్మి ఎన్నో సంవత్సరాలు అద్వకేట్ నారాయణ చుట్టూ తిరిగిన లాభం లేకపోయింది .అయినా సరే చేసేది లేక గతంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో అద్వకేట్ నారాయణపై ఫిర్యాదు చేయగా డబ్బుల విషయంలో మేము జోక్యం చేసుకోమంటూ వీరిని పంపించి వేశారని లక్ష్మి తెలిపారు. కాగా వెంకటేశ్వర్లు కు అప్పులు పెరగడంతో అద్వకేట్ నారాయణను గట్టిగా నిలదీశారు. ఆరు సంవత్సరాలు గడుస్తున్న ఇంకా ఎందుకు డబ్బులు ఇవ్వట్లేదని అడిగారు. చేసేది లేక మాకు అప్పులు ఎవరైతే ఇచ్చారో వారికి సమాధానం చెప్పు అంటూ అద్వకేట్ నారాయణ ను కారులో తన ఇంటి నుండి ప్రకాశం జిల్లాలోని ఎర్రగుంటపాలెం కు తీసుకెళ్లారు .అక్కడ వారితో మాట్లాడిన తర్వాత తిరిగి ఇతని వనస్థలిపురం లోని తన ఇంటికి తీసుకువచ్చారు .అప్పటికే అద్వకేట్ నారాయణ భార్య సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పిఎస్ లో కిడ్నాప్ కేసు నమోదు అయింది. దీంతో పోలీసులు రిటైర్డ్ ఆర్మీ వెంకటేశ్వర్లు, బంధువు సరస్వతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరొక వ్యక్తి పరారీలో ఉన్నారు. కాగా మాకు ఇచ్చే డబ్బుని మాకు ఇవ్వమని అడిగితే పోలీసులు మాపై కేసు నమోదు చేశారని గతంలో మేము కంప్లైంట్ ఇస్తే పోలీసులు పట్టించుకోలేదని లక్ష్మి తెలిపారు. మా వద్ద 35 లక్షలు తీసుకొని భూమి ఇప్పిస్తా అని చెప్పి మోసం చేసిన నారాయణపై ఎందుకు కేసు నమోదు చేయడం లేదని మాకు న్యాయం చేసే వారే లేరా అంటూ లక్ష్మి ప్రశ్నిస్తున్నది.

మంగళవారం 10 జూన్ 2025
అగ్నిధార

# ఏంటి తమ్ముడు ఈ గోల హీరోయిన్లతో ట్రైలర్ డేట్ అనౌన్స్‌మెంట్!



ఇటీవల టాలీవుడ్ మూవీ ప్రమోషన్లలో డిఫరెంట్‌గా ట్రై చేస్తున్నారు. అందరికంటే కాస్తా భిన్నంగా చేస్తూ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. తాజాగా నితిన్ హీరోగా నటిస్తోన్న చిత్రం 'తమ్ముడు' మేకర్స్ అదే అలానే ట్రై చేశారు. గతంలో మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసేందుకు కొత్తగా ట్రై చేశారు. తాజాగా ట్రైలర్ అప్‌డేట్ ఇ?చ్చేందుకు మరోసారి అదే స్టైల్‌నే ఫాలో అయ్యారు. హీరోయిన్లు హడావుడి చేస్తూ ట్రైలర్ డేట్ ప్రకటించారు. దీనికి సంబంధించిన వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ వీడియోలో 'నేను అడగడం వల్లే ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇప్పుడు ట్రైలర్ విషయంలోనూ అంతే' అంటూ వర్ష బొల్లమ్మ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించింది. అయితే మేము చెప్తాం అంటూ అక్కడే ఉన్న హీరోయిన్ సప్తమీ గౌడ, స్వాసిక చెబుతారు. ఈ మాట విన్న లయ అసలు మీరిద్దరు ఎవరు? అని ప్రశ్నిస్తుంది. వేరే సినిమాలో నటించి.. తమ్ముడు అనుకున్నారా? అంటూ వర్ష బొల్లమ్మ నవ్వులు పూయిస్తుంది. చివర్లో డైరెక్టర్ ఎంట్రీ ఇచ్చి.. ఏంటి మీ గోల? మీ డౌట్స్ క్లారిఫై అవ్వాలంటే ట్రైలర్ చూడండి అని అనడంతో వీడియో ముగుస్తుంది. టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా నటిస్తోన్న తమ్ముడు ట్రైలర్‌ను జూన్ 11న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కాగా.. ఈ సినిమాలో సప్తమి గౌడ, లయ, వర్ష బొల్లమ్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించారు. ఈ మూవీ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో సౌరభ్ సచ్‌దేవా, హరి తేజ, శ్రీకాంత్ అయ్యంగార్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు.



# ఆకట్టుకునేలా 'అఖండ 2' టీజర్

బాలకృష్ణ, బోయపాటి కాంబోలో వచ్చిన 'అఖండ' సూపర్ హిట్. 2021 డిసెంబరులో రిలీజైన ఈ సినిమాకు ప్రస్తుతం సీక్వెల్ తీస్తున్నారు. షూటింగ్ చాలావరకు పూర్తి చేశారు. జూన్ 10న అంటే రేపటి రోజున బాలకృష్ణ పుట్టినరోజు. ఈ సందర్భంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. తొలి భాగానికి ఏ మాత్రం తగ్గకుండా ఈసారి కూడా సినిమాని ప్లాన్ చేస్తున్నారు. టీజర్ చూస్తుంటే ఆ విషయం అర్థమవుతోంది. తొలి భాగంతో పోలిస్తే ఈసారి బాలకృష్ణ లుక్‌లో చిన్నపాటి మార్పులు చేశారు. పొడవాటి జుత్తుతో పాటు పొడుగు గడ్డంతో బాలకృష్ణ సరికొత్తగా కనిపించారు. మంచు కొండల్లో ఆయన్ని పరిచయం చేస్తూ.. ఓ ఫైట్ సీన్ చూపించారు. 'నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైనా కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా? అమాయకుల ప్రాణాలు తీస్తావా?' అంటూ విలన్‌కి వార్నింగ్ ఇచ్చే ఓ డైలాగ్ కూడా ఉంది. మంచు కొండల్లో బాలయ్య నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ కాస్త కృత్రిమంగా అనిపించాయి. అలానే విలన్ ఎవరనేది రివీల్ చేయలేదు. ఎప్పటిలానే తమన్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో ఆకట్టుకున్నాడు. సెప్టెంబరు 25న సినిమాని థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. మరి అది తేదీకి పవన్ 'ఓజీ' కూడా రిలీజ్ కానుంది. ఇద్దరూ వస్తారా? లేదంటే ఎవరైనా తప్పుకొంటారా అనేది చూడాలి? ఈ సినిమాకు బోయపాటి దర్శకుడు కాగా.. 14 రీల్స్ సంస్థతో పాటు బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని ఓ నిర్మాతగా వ్యవహరిస్తోంది. 'అఖండ' నుంచి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చిన బాలయ్య.. తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ చిత్రాలతో వరస హిట్స్ అందుకున్నారు. తాజాగా రిలీజైన 'అఖండ 2' టీజర్ చూస్తుంటే మరోసారి ప్రేక్షకుల్ని అలరించడం ఖాయమనిపిస్తోంది.

# పరువాలతో పిచ్చెక్కిస్తున్న ప్రగ్యాజైస్వాల్





# కవలలను టార్గెట్ చేసి చంపే సైకో కిల్లర్.. ఓటీటీలో ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్..

ఎప్పటిలాగే ఈ వారం కూడా థియేటర్లలో పలు కొత్త సినిమాలు రిలీజవుతున్నాయి. అలాగే ఓటీటీలోనూ పలు కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు రానున్నాయి. ఈ వారం ఓటీటీల విషయానికి వస్తే.. సమంత శుభం, మలయాళం సినిమా జింఖానా, అలాగే రానా నాయుడు లాంటి ఆసక్తికర సినిమాలు,వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వస్తున్నాయి. అయితే వీటితో పాటు ఓ ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ కూడా స్ట్రీమింగ్ కు వస్తోంది. గత నెలలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండడంతో ఈ సినిమా జనాలకు బాగా నచ్చేసింది. ఒక పట్టణంలో సీరియల్ కిల్లింగ్స్ జరుగుతూ ఉంటే వాటిని అడ్డుకునేందుకు పోలీసులు ఎలాంటి ప్లాన్ వేశారు అనేది ఈ మూవీలో చక్కగా చూపారు. ఇక ఐఎమ్‌డీబీ కూడా ఈ సినిమాకు 7.9 రేటింగ్ ఇవ్వడం విశేషం. సినిమా కథ విషయానికి వస్తే.. వైజాగ్‌లో వరుస హత్యలు జరుగుతుంటాయి. తొలుత ఈ కేసును ఏసీసీ డీల్ చేస్తాడు. అయితే విచారణ మధ్యలోనే అతనికి యాక్సిడెంట్ అవుతుంది. దీంతో సిన్సియర్ పోలీసాఫీసర్ అయిన హీరో చేతికి ఈ కేసు వస్తుంది. ఈ హత్యల విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. చనిపోయినవారంతా కవలలు అని, ఇద్దరిలో ఒకరిని మాత్రమే చంపుతున్నారని హీరో తెలుసుకుంటాడర. మరి ఈ హత్యలు చేస్తున్న సీరియల్ కిల్లర్ ఎవరు? ట్విన్స్‌లో ఒకరిని మాత్రమే ఎందుకు చంపుతున్నాడు? వారితో సీరియల్ కిల్లర్‌కు ఉన్న సంబంధం ఏంటి? పోలీసులు ఈ కేసును సాల్వ్ చేశారా? చివరకు హంతకుడిని పట్టుకున్నారా? లేదా? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఈ ఇంటెన్స్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ పేరు లెవెన్. నవీన్ చంద్ర హీరోగా నటించాడు. రియా హరి, శశాంక్, అభిరామి తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. లోకేశ్ అజిల్స్ దర్శకత్వం వహించారు. ఏఆర్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించారు. మే 16న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వస్తోంది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా లో13 నుంచి లెవెన్ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రాలను ఇష్టపడేవారికి లెవన్ ఒక మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com